www.bharathasakthi.com

# భారత శక్తి

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal


సంపుటి : 21 | సంచిక : 38 | హైదరాబాద్ | ఆదివారం,జులై 12 , 2026 | పేజీలు : 12 | వెల : 1.00

## ప్రతీకారం తీర్చుకుని తీరుతాం: ఇరాన్ సుప్రీం లీడర్



ఇరాన్ మాజీ సుప్రీం లీడర్, తన తండ్రి అయతొల్లా ఖమేనీ మృతికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకుంటానని దేశ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ప్రతినబూనారు. ఇరాన్ ప్రజలు ప్రతీకారాన్ని కాంక్షిస్తున్నారని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని విడుదల చేశారు. తన తండ్రి ఖమేనీ రక్తం చిందడానికి కారణమైన వారిపై ప్రతీకారం తప్పదని అన్నారు. ఈ రెండు యుద్ధాల్లో అమరులైన ఇరాన్ ప్రజల తరఫున గట్టి బదులిస్తామని చెప్పారు.అయతొల్లా ఖమేనీ అంత్యక్రియల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలకు కూడా మొజ్తాబా కృతజ్ఞతలు తెలిపారు. శత్రువర్గం తునాతునకలయ్యే స్థాయిలో ప్రజలు

2లో..




## నాలాలకు విముక్తి

### ఊపిరి పీల్చుకుంటున్న హైదరాబాద్


- 20 రోజుల్లో 1,570 ట్రక్కుల పూడిక తొలగింపు
- క్షేత్రస్థాయిలో వేగవంతంగా సాగుతున్న హైడ్రా పూడికతీత పనులు.

**హైదరాబాద్, జులై 11: భారత శక్తి,**నగరంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన మురుగు సమస్యకు, వరద ముప్పుకు 'హైడ్రా' చెక్ పెడుతోంది. జూన్ 22 నుండి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన పూడికతీత పనులతో నగరంలోని వరద కాలువలు ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. నిరంతరం కొనసాగుతున్న ఈ పనుల ఫలితంగా, అడుగంటిన నాలాలు మళ్లీ ప్రవాహ సామర్థ్యాన్ని పుంజుకుంటున్నాయి.

2లో..

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

## రాజ్‌నాథ్ సింగ్



- ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్
- విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం
- సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం
- యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
- 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

2లో..

## వియత్నాంలో భారతీయ పర్యాటకుల
## పడవ ప్రమాదం..!

- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో తీవ్ర విషాదం
- పూ క్వాక్ ద్వీపం సమీపంలో బోల్తాపడిన పర్యాటక పడవ.
- ప్రమాదంలో కడప వాసి కూడా ఉన్నట్లు సమాచారం
- కడప వాసి కుటుంబ వివరాలకై ప్రయత్నిస్తున్న జిల్లా యంత్రాంగం
- సహాయక చర్యలు కొనసాగుతున్నాయని భారత రాయబార కార్యాలయం వెల్లడి



**న్యూఢిల్లీ/వియత్నాం, జులై 11:** వియత్నాంలోని పూ క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న వేగ పడవ బోల్తాపడిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పడవలో మొత్తం 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 15 మంది భారతీయులు మృతి చెందినట్లు సమాచారం. మరో 21 మందిని సురక్షితంగా రక్షించి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు

2లో..

## కాళేశ్వరంపై హరీశ్‌రావు సూచన మేరకే
## ఈటల రాజేందర్ మాట్లాడారు

### - సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం



**హైదరాబాద్:** కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించారని తెలిపారు. ఈరోజు(శనివారం) సచివాలయంలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు.

### కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు..

కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని

2లో..

## పోలీసుల నిర్లక్ష్యం వల్లే షాబాద్‌లో హత్యలు జరిగాయి: హరీశ్ రావు



**సిద్దిపేట (భారత శక్తి):** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో రాజ్‌కుమార్ అనే వ్యక్తి ఆరుగురిని హత్య చేయడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఈ ఘటన అత్యంత దారుణమైనదని, హృదయవిదారకమని ఆయన పేర్కొన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ హత్యలు జరిగాయని మాజీ మంత్రి ఆరోపించారు. పరామర్శకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేయడంపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మానవత్వం, నైతిక బాధ్యత ఉంటే హోంమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యవస్థగా మార్చిందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్లను సెటిల్‌మెంట్ అడ్డాలుగా మార్చారని ధ్వజమెత్తారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా తెలంగాణ పరువు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్తులను కట్టడి చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడంలో ఉన్న శ్రద్ధ, రేపిస్టులను

2లో..

## మహిళా శక్తితోనే
## వికసిత భారతం

### - గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

- చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం: 2029 నుండి మారుతున్న రాజకీయ ముఖచిత్రం.
- 'మై భారత్' పోస్టర్ల ఆవిష్కరణ.. లోక్‌భవన్‌లో సందడిగా సాగిన యువజన సమావేశం




**హైదరాబాద్, జులై 11: భారత శక్తి** "మహిళల ఆర్థిక, రాజకీయ సాధికారత మరియు యువత యొక్క చైతన్యమే దేశాభివృద్ధికి నిజమైన పునాది. నవభారత నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషించాలి" అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. లోక్‌భవన్‌లో ఏర్పాటు చేసిన 'వికసిత్ వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రామ్' (VVVP) మరియు 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్' (VBYP) విజేతల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'మై భారత్' (MY Bharat) వేదికగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

### చారిత్రాత్మక నిర్ణయంతో నారీ శక్తికి పట్టం

దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 'నారీ శక్తి వందన్ అధినియం' చట్టం ఒక మైలురాయి అని గవర్నర్ అభివర్ణించారు. చట్టసభల్లో మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా, 2029 ఎన్నికల నాటికి శాసన వ్యవస్థల్లో మహిళా శక్తి రెట్టింపు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయాలే కాకుండా, 'ప్రధానమంత్రి జనధన్ యోజన' వంటి పథకాలతో మహిళలను నేరుగా ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించడం వల్ల వారిలో స్వావలంబన పెరిగిందని గవర్నర్ పేర్కొన్నారు.

### ఉద్యోగార్థులుగా కాదు.. ఉపాధి కల్పితాలుగా ఎదగండి

యువతను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపన

2లో..

## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు: కేటీఆర్



**హైదరాబాద్ (భారత శక్తి)** తెలంగాణలో సాగునీటి సంక్షోభం, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన కేటీఆర్ మాట్లాడుతూ..
రాజకీయ కక్షతో సీఎం రేవంత్ రెడ్డి రైతాంగాన్ని నిలువునా ముంచేస్తున్నారని మండిపడ్డారు. రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ఇచ్చిన నివేదికను చూసి సీఎం సోయి తెచ్చుకోవాలని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చని ఫోరం సూచించిందని తెలిపారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద 96.79 మీటర్ల నీటి ప్రవాహం ఉందని చెప్పారు. 94 మీటర్ల లభ్యత వద్దే పంపులు ఆన్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారన్నారని... ఈ లెక్కన నీటిని పంప్ చేయవచ్చని అన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నా ఈ ప్రవాహం మరో 100 రోజులు కొనసాగుతుందని... రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే గోదావరి బేసిన్‌లోని అన్ని జలాశయాలను నింపి తెలంగాణను సస్యశ్యామలం చేయవచ్చని కేటీఆర్ వివరించారు. కానీ రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే

2లో..

## టీజీఎస్పీడీసీఎల్ 'సురక్ష 2026'

### విద్యుత్ రంగంలో 'జీరో యాక్సిడెంట్' లక్ష్యంగా సమగ్ర భద్రతా విప్లవం



**హైదరాబాద్, జూలై 11, భారత శక్తి:**విద్యుత్ పంపిణీ వ్యవస్థలో మానవ ప్రాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రమాదరహిత పని వాతావరణాన్ని కల్పించడమే ధ్యేయంగా టీజీఎస్పీడీసీఎల్ (TGSPDCL) ప్రతిష్టాత్మక 'సురక్ష 2026 -- సేఫ్టీ ఎక్స్‌పో & వర్క్‌షాప్'ను నిర్వహించింది. హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సంస్థ ఛైర్మన్ ౘ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు.

### భద్రత: నిబంధన కాదు, సంస్కృతి

ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో భద్రత అనేది కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని, ప్రతి ఉద్యోగి జీవనశైలిలో భాగంగా మారాలని ఉద్ఘాటించారు. "క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఉద్యోగి ప్రాణం

2లో..

## రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి..
## కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



**హైదరాబాద్, జూలై 11, భారత శక్తి:** రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడ ప్రాంతాల్లో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి, ఘటన వివరాలు తెలియగానే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం సేకరించారు. నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని,

2లో..

# మహిళా శక్తితోనే వికసిత భారతం




వైపు అడుగులు వేయాలని సూచించారు. "ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే శక్తివంతులుగా మారండి" అని ఆయన దిశానిర్దేశం చేశారు. సాంస్కృతిక విలువలను, భారతీయతను కాపాడుకుంటూనే, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా యువత సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువతను జాతీయ స్రవంతిలో చేర్చే 'మై భారత్' పోర్టల్ పోస్టర్లను గవర్నర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన వ్యవహారాల శాఖ ప్రతినిధులు స్నేహల్ దినేశ్వర్, జి. రాజేష్, ఆర్. శశాంక్ పాల్గొన్నారు.

### లోక్‌భవన్‌లో ప్రముఖుల భేటీ

అంతకుముందు, లోక్‌భవన్‌లో జరిగిన సమావేశంలో సుల్తాన్‌పూర్ ఎంపీ రామ్ భౌల్ నిషాద్, పద్మశ్రీ పురస్కార గ్రహీత మురళీ మోహన్, జేబీఈఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జె.వి. కృష్ణారావు, పాత్ క్రియేటర్స్ ఎండీ ఆశిష్ చింతకాయల తదితరులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సామాజిక, విద్యా విషయాలపై ఈ సందర్భంగా చర్చలు జరిగాయి.

# టీజీఎస్పీడీసీఎల్ 'సురక్ష 2026'








సంస్థకు అమూల్యం. భద్రత విషయంలో నిర్లక్ష్యం లేదా అతివిశ్వాసానికి తావు లేదు" అని ఆయన స్పష్టం చేశారు. సైన్యంలో కమాండర్‌కు తన సైనికుల ప్రాణాల పట్ల ఎంత బాధ్యత ఉంటుందో, విద్యుత్ శాఖలో ఫోర్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు తమ సిబ్బంది భద్రత విషయంలో అంతకంటే బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.

### జీరో ఫేటల్స్ - జీరో నియర్ మిస్' దిశగా అడుగులు

సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం ప్రమాదాల సంఖ్యను తగ్గించడం మాత్రమే కాదని, 'జీరో ఫేటల్ యాక్సిడెంట్స్ -- జీరో నియర్ మిస్ ఇన్సిడెంట్స్' (ఎలాంటి చిన్న ప్రమాదాలు కూడా జరగని పరిస్థితి) సాధించడమేనని ఆయన ప్రకటించారు. ఏ పని ప్రారంభించినా:

- విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయడం.
- రివర్స్ ఫీడింగ్ (ఇన్వర్టర్లు, యూపీఎస్, జనరేటర్లు) లేదని నిర్ధారించుకోవడం.
- ప్రతి పనికి ముందు నిమిషం పాటు ఆలోచించి భద్రతా ప్రమాణాలను ధృవీకరించడం వంటివి కచ్చితంగా పాటించాలని సూచించారు.

### సాంకేతికతతో భద్రతకు భరోసా

సేఫ్టీ ఎక్స్‌పోలో భాగంగా, అత్యాధునిక రక్షణ పరికరాలను జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. విద్యుత్ రంగంలో ప్రమాదాలను నివారించేందుకు దిగువ పేర్కొన్న సాంకేతికతను విస్తృతం చేయాలని నిర్ణయించారు:

**వ్యక్తిగత రక్షణ సామగ్రి (PPE):** సేఫ్టీ హార్నెస్‌లు, ఫాల్ ప్రొటెక్షన్ సిస్టమ్స్.
**నిర్వహణ పరికరాలు:** ఇన్సులేటెడ్ టూల్స్, హైడ్రాలిక్ ఢ మెకానికల్ లిఫ్టింగ్ పరికరాలు.
**టెస్టింగ్ & మానిటరింగ్:** ఆధునిక ఎలక్ట్రికల్ టెస్టింగ్ ఉపకరణాలు, ఆటోమేటెడ్ ఎర్తింగ్ సిస్టమ్స్.

### విస్తృత భాగస్వామ్యం

సుమారు 35కి పైగా ప్రముఖ భద్రతా పరికరాల తయారీ సంస్థలు ఈ ఎక్స్‌పోలో పాల్గొన్నాయి. కరమ్ సేఫ్టీ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రోసేఫ్, భారత్ స్మార్ట్ సర్వీసెస్ వంటి సంస్థలు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి అత్యాధునిక పరికరాల పనితీరును వివరించాయి. ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, ఆయిల్ లీకేజీ నివారణ, ప్రమాదకర తీగల గుర్తింపు వంటి అంశాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలో ఈ వర్క్‌షాప్ వేదికగా ఉద్యోగులకు అవగాహన కల్పించారు.

### అవగాహనయే రక్షణ కవచం

కేవలం ఉద్యోగులే కాకుండా, రైతులకు, వినియోగదారులకు మరియు సాధారణ ప్రజలకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎన్. నర్సింహులు, వి. శివాజీ, చి. చక్రపాణి, పి. కృష్ణారెడ్డితో పాటు ఉన్నతాధికారులు మరియు భారీ సంఖ్యలో క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.
"సురక్షిత ఉద్యోగి, సురక్షిత విద్యుత్ వ్యవస్థ, సురక్షిత సమాజం" అన్న నినాదంతో టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ భద్రతా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

## కాళేశ్వరంపై హరీశ్‌రావు సూచనల మేరకే ఈటల రాజేందర్ మాట్లాడారు..


ప్రస్తావించారు.

### గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చింది..

మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ (NDSA) కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాలాలకు విముక్తి

### సమిష్టి కృషితో సత్ఫలితాలు




హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ టీమ్స్ (MRTs) మరియు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DRF) సంయుక్తంగా రంగంలోకి దిగి ఈ బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టాయి. జూన్ 22 నుంచి జులై 11 వరకు కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఏకంగా 1,570 ట్రక్కుల వ్యర్థాలను, పూడికను నాలాల నుంచి తొలగించాయి. కీలకమైన మ్యాన్‌హోల్స్, కల్వర్టుల వద్ద పేరుకుపోయిన భారీ వ్యర్థాలను క్లియర్ చేయడం వల్ల వరద నీరు సాఫీగా సాగిపోయేలా మార్గాలను సుగమం చేశారు. దీనివల్ల కాలనీల్లో మురుగు నీరు నిలిచిపోయే సమస్యలు గణనీయంగా తగ్గాయని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు: ఏవీ రంగనాథ్

నగర ప్రజలు తమ ఇళ్లలోని పనికిరాని వస్తువులను, చెత్తను వరద కాలువల్లో పారబోయడం వల్లే ప్రధాన అడ్డంకులు ఏర్పడుతున్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కురిసినప్పుడు నీరు సాఫీగా వెళ్లకుండా, ఈ చెత్త అడ్డుపడటం వల్లే రోడ్లు, కాలనీలు జలమయం అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.
ప్రజల బాధ్యతను గుర్తు చేస్తూ..

### కమిషనర్ చేసిన సూచనలు

వ్యర్థాల నిర్వహణ: చెత్తను కాలువల్లో వేయకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ ఆటోల'కు అందించాలి.
**నిబంధనల అమలు:** చెత్తను బహిరంగంగా కాలువల్లో పడేయడం కంటే, నిర్ణీత చెత్త కుండీల్లో (డస్ట్ బిన్స్) మాత్రమే వేయాలి. ప్రజా భాగస్వామ్యం: నగరంలో ఎక్కడ చెత్త తీసినా టన్నుల కొద్దీ వ్యర్థాలు బయటపడుతున్నాయి. పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడుకోగలమని ఆయన పిలుపునిచ్చారు. నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయిలో హైడ్రా సిబ్బంది చేస్తున్న కృషి నగరవాసులకు భరోసానిస్తోంది. రాబోయే రోజుల్లో నాలాల ఆక్రమణలు, అడ్డంకులను పూర్తిగా తొలగించి, నగర డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా హైడ్రా ముందుకు సాగుతోంది. ఈ వార్తా కథనంపై మీకు ఏవైనా అదనపు సూచనలు ఉన్నాయా లేదా దీనిని మరింత క్లుప్తంగా మార్చుమంటారా?

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, శిక్షణ పొందిన సైనికులు, దేశ సంకల్పమేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. నేడు విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "నూతన సాంకేతికతలు యుద్ధ స్వభావాన్ని మార్చిన మాట వాస్తవమే. కానీ, సంప్రదాయ యుద్ధ సామర్థ్యాల ప్రాధాన్యతను అవి ఏమాత్రం తగ్గించలేదు. యుద్ధం ప్రాథమిక సూత్రాలను నెరవేర్చడానికి బలమైన సంప్రదాయ సామర్థ్యాలు నేటికీ ఎంతో అవసరం. కేవలం కొత్త టెక్నాలజీపై ఆకర్షణతో సంప్రదాయ సైనిక శక్తిని నిర్లక్ష్యం చేసిన దేశాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయని చరిత్ర మనకు గుర్తుచేస్తోంది" అని వివరించారు.
నూతన టెక్నాలజీ, సంప్రదాయ వేదికలు ఒకదానికొకటి పోటీ కాదని, అవి పరస్పర పూరకాలు అని రక్షణ మంత్రి తెలిపారు. "ఒక సంప్రదాయ వేదిక కొత్త టెక్నాలజీ లేకుండా బలహీనపడుతుంది, అదే సమయంలో టెక్నాలజీకి ఒక వేదిక అవసరం. అందుకే, రెండు రంగాల్లోనూ రాణిస్తూ, వాటి మధ్య సమతుల్యం పాటించాలనేది భారత విధానం. భవిష్యత్ సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతూనే, మన సంప్రదాయ సామర్థ్యాలను నిరంతరం పదునుపెట్టుకుంటాం. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఈ సంకల్పానికి, నిబద్ధతకు ప్రతీక" అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు.. సంప్రదాయ, ఆధునిక సామర్థ్యాలను సమర్థవంతంగా మేళవించగల భారత శక్తిని నిరూపించాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. ఆత్మరక్షణకే కాకుండా అవసరమైనప్పుడు శత్రువుపై నిర్ణయాత్మకమైన దెబ్బకొట్టి, వారిని పూర్తిగా నిర్మూలించగల సత్తా భారత్‌కు ఉందని ఈ ఆపరేషన్ రుజువు చేసిందని పేర్కొన్నారు. యుద్ధనౌకల నిర్మాణం కేవలం నౌకాదళాన్ని బలోపేతం చేయడమే కాదని, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తినిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. భారత్‌ను నౌకా నిర్మాణ రంగంలో గ్లోబల్ హబ్‌గా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'పై వేగంగా పనిచేస్తున్నామని చెప్పారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## ప్రతీకారం తీర్చుకుని తీరుతాం: ఇరాన్ సుప్రీం లీడర్

తరలివచ్చారని చెప్పారు. ఇరాన్, ఇరాక్ ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో హాజరుకావడం చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఇటీవల గల్ఫ్‌లో చెలరేగిన ఉద్రిక్తతలు కాస్త తగ్గినట్టే కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో శాంతి ఒప్పందం ముగిసిపోయిందన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాము ఇరాన్‌తో చర్చలకు సుముఖంగానే ఉన్నామని చెప్పారు. ఇప్పటికే ఇరాన్‌కు చెందిన ఒక బృందం అమెరికాతో చర్చలు కొనసాగించేందుకు శనివారం ఒమన్ కు వెళ్లింది. హోర్ముజ్‌లో ఆయిల్ ట్యాంకర్‌లపై దాడి పొరపాటున జరిగిందని ఇరాన్ బృందం ట్రంప్ సలహాదారులకు చెప్పినట్టు తెలుస్తోంది. చర్చలు ముందుకు సాగకుండా ఇరాన్‌లో కొందరు అతివాదులు ఈ దాడి చేశారని ఇరాన్ బృందం చెప్పినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## వియత్నాంలో భారతీయ పర్యాటకుల పడవ ప్రమాదం..!

దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులే ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీకి చెందిన కొందరు సెల్‌ఫోన్ వ్యాపారులు కూడా మృతి చెందినట్లు సమాచారం. కడపకు చెందిన శ్రీధర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే బాధితుని కుటుంబ వివరాలను తెలుసుకునేందుకు కడప జిల్లా యంత్రాంగం ప్రయత్నిస్తోంది. పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ తెలుసుకుంటున్నామని తెలిపింది. బాధిత కుటుంబాలకు సమాచారం, సహాయం అందించేందుకు హో చి మిన్ నగరంలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో, అలాగే హనోయిలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

**సహాయం కోసం సంప్రదించాల్సిన నియంత్రణ కేంద్రాల ఫోన్ నంబర్లు:**

+84 36 281 7930
+84 91 552 3714
+84 33 452 0414
**హనోయి నియంత్రణ కేంద్రం: +84 91 308 9165**

## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు: కేటీఆర్

కుట్రతో నీళ్లివ్వడం లేదని ఆరోపించారు. 'ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు' అని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన కొనసాగితే కాంగ్రెస్‌కు 117 సీట్లు కాదు కదా... 7 సీట్లు కూడా రావని హెచ్చరించారు.

## పోలీసుల నిర్లక్ష్యం వల్లే షాబాద్‌లో హత్యలు జరిగాయి: హరీశ్ రావు

అరెస్టు చేయడంలో లేదని హరీశ్ రావు నిప్పులు చెరిగారు. అత్యాచారానికి గురైన బాలికతో పాటు ఆ కుటుంబానికి చెందిన మరో ఇద్దరినీ నిందితుడు హత్య చేశాడని హరీశ్ రావు పేర్కొన్నారు. అతని దాడి నుంచి తప్పించుకున్న దివ్యాంగురాలైన బాలికను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. వెంటనే ఆ చిన్నారి పేరిట కోటి రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమె పోషణ బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు తేల్చి చెప్పారు.

## సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి..!

**రాష్ట్ర సమాచార కమిషనర్ వంటేరు రవిబాబు**
**ఆర్‌టీఐ రికార్డుల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు**
**లోపాలున్న కార్యాలయాలకు షోకాజ్ నోటీసులు,**
**చక్కటి నిర్వహణకు అభినందనలు**



కడప, జూలై 11(భారత శక్తి ): సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) అమలులో ప్రభుత్వ కార్యాలయాలు పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ వంటేరు రవిబాబు అధికారులకు సూచించారు. వైఎస్సార్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడప, సీకే దిన్నె మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఆర్‌టీఐ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ కమిషనర్ వంటేరు రవిబాబు మొదట కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేయగా నిర్వహణ సంతృప్తికరంగా ఉందని అభినందించారు. అనంతరం కడప జిల్లా కోర్టును సందర్శించి ఆర్‌టీఐ చట్టంలోని 4(1)(బి) నిబంధనల ప్రకారం తప్పనిసరిగా నిర్వహించాల్సిన సమాచారాన్ని అందుబాటులో ఉంచకపోవడంతో సంబంధిత ప్రజా సమాచార అధికారికి (పీఐఓ) షోకాజ్ నోటీసు జారీ చేశారు.
తర్వాత చింతకొమ్మదిన్నె మండలంలోని మూలవంక స్వర్ణ గ్రామ సచివాలయంలో కూడా 4(1)(బి) నిబంధనల అమలులో లోపాలు గుర్తించి సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.
అనంతరం నాగిరెడ్డిపల్లి స్వర్ణ గ్రామ సచివాలయంలో తనిఖీ నిర్వహించి అక్కడ కూడా 4(1)(బి) నిబంధనల ప్రకారం వివరాలు నిర్వహించకపోవడంతో షోకాజ్ నోటీసు ఇచ్చారు. తెలుగు గంగా కార్యాలయంలో ఆర్‌టీఐ రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తించి సంబంధిత ప్రజా సమాచార అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. చింతకొమ్మదిన్నె తహసీల్దార్ కార్యాలయం, చింతకొమ్మదిన్నె ఎంపీడీవో కార్యాలయంలను పరిశీలించగా రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండటంతో అధికారులను అభినందించారు. ఊటుకూరు వార్డు పరిపాలన సచివాలయంలో ఆర్‌టీఐ వివరాల బోర్డు, డీఆర్టీఎస్ఐఎల్ఎస్ బోర్డు ప్రదర్శించకపోవడంతో సంబంధిత వార్డు పరిపాలన అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ఆర్‌టీఐ వివరాల బోర్డు నిర్వహించకపోవడంపై కూడా షోకాజ్ నోటీసు ఇచ్చారు. చివరగా కడప జిల్లా కలెక్టరేట్ లోని ఏవో కార్యాలయాన్ని, జిల్లా ఖజానా కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ తదితర కార్యాలయంలలో ఆర్‌టీఐ రికార్డులను పరిశీలించిన రాష్ట్ర సమాచార కమిషనర్, అక్కడి రికార్డుల నిర్వహణపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసి సంబంధిత అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా వంటేరు రవిబాబు మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్‌టీఐ చట్టంలోని 4(1)(బి) నిబంధనల మేరకు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పౌర సేవల ప్రణాళిక (సిటిజన్ చార్టర్), ప్రజా సమాచార అధికారుల వివరాలు, ఆర్‌టీఐ సమాచారం ప్రదర్శించే బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించే విధంగా చట్టంలోని నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ప్రతి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, పౌర సేవల సమాచార ప్రదర్శన సక్రమంగా ఉండాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే సమయంలో ఆదర్శంగా రికార్డులు నిర్వహిస్తున్న కార్యాలయాలను ఇతర శాఖలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి.. కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణం సహాయం అందించాలని, మానసిక–సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని సీతక్క హెచ్చరించారు.

బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. కేసు వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన దారుణ హత్యల వెనుక పోక్సో కేసు కక్ష ఉందని పోలీసు దర్యాప్తు వెల్లడైంది. నిందితుడు రాజ్‌కుమార్ (28) తనపై పోక్సో కేసు నమోదు చేసి జైలు పంపిన బాలిక, ఆమె తల్లి, నానమ్మను కత్తితో నరికి చంపాడు. అనంతరం తన భార్య సరిత (పార్వతి సరిత), 3 ఏళ్ల కుమార్తె, 2 ఏళ్ల కుమారుడిని కూడా కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘోర ఉదంతంలో మొత్తం ఆరుగురు మృతి చెందారు. గత మే 16న బాలికను వేధించాడని ఆమె తల్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి మే 26న రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. శుక్రవారం బెయిల్‌పై విడుదలైన వెంటనే ఈ దారుణం చేశాడని పోలీసులు తెలిపారు.

# సంపాదకీయం

భారత శక్తి
VOICE OF INDIAN

## తెరపైకి మెన్ కమిషన్

ఇది అత్యంత బాధాకరమైన విషయం.. ఎందుకంటే జరుగుతున్న సంఘటనలు అలా ఉన్నాయి కాబట్టి. గతంలో ఎన్నడూ కూడా ఈ విధంగా లేదు.. ఇలాంటి సంఘటనలు జరగలేదు. కానీ ఇప్పుడు ఒక దాని తర్వాత ఒకటి చోటు చేసుకుంటున్నాయి. ఎలా ఉంటున్నాయి అంటే.. ఒకదాన్ని మించి మరొకటి ఉంటున్నాయి. పైగా భయాన్ని కలగజేస్తున్నాయి. జీవితంలో పెళ్లి అంటేనే వెన్నులో వణుకు పుట్టే విధంగా చేస్తున్నాయి.పూణేలో కేతన్ అగర్వాల్ ను అతనికి కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ చంపేసిన తర్వాత.. ఆ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఈ కేసు కు సంబంధించిన అనేక సంచలన నిజాలు ఒకదాని వెంట ఒకటి బయటపడుతున్న తర్వాత.. మనదేశంలో ఒక రకమైన చర్చ నడుస్తోంది. ఆ చర్చ ఏకంగా పార్లమెంట్ దాకా వెళ్ళింది. పైగా పెద్ద పెద్ద రాజకీయ నాయకులు కూడా జరుగుతున్న పరిణామాలను చూసి భయపడుతున్నారు.దేశంలో ఒక వింత, విచిత్రమైన, మునుపెన్నడూ ఊహించని చర్చ మొదలైంది. ఇప్పటివరకు 'మగాడ్రా బుజ్జీ.. నీకేం తక్కువ?' అంటూ మీసాలు తిప్పిన పురుష పుంగవుల కోసం ప్రత్యేకంగా ఒక కమిషన్ కావాలంటూ రాజ్యసభ ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును పార్లమెంట్‌లో పడేశారు. "జాతీయ మహిళా కమిషన్" తరహాలోనే, ఇకపై "జాతీయ పురుషుల కమిషన్" కూడా పెట్టాలని ఆయన డిమాండ్. ఈ బిల్లు బయటకొచ్చిందో లేదో.. పుణెలో జరిగిన కేతన్ అగర్వాల్ హత్య కేసు పుణ్యమా అని సోషల్ మీడియాలో 'మెన్ ఆర్ ఆల్సో హ్యూమన్స్' (మగాళ్లు కూడా మనుషులే) అనే ట్రెండ్ ఊపందుకుంది. కన్నీళ్లు పెడుతున్న 'కండల వీరులు' సమాజంలో మగాడంటే ఎప్పుడూ స్ట్రాంగ్‌గా ఉండాలి, ఏడవకూడదు.. భరించాలి అనే రూల్స్ ఉన్నాయి కదా! కానీ ఈ బిల్లు తెచ్చిన లెక్కలు చూస్తుంటే మగాళ్ల గుండెల్లో దాగున్న బాధలు హిమాలయాలంత ఉన్నట్టు కనిపిస్తోంది. ఇంట్లో భార్య చేతిలో లేదా బెల్లం ముక్క లాంటి అత్తగారి చేతిలో దెబ్బలు తిన్నా బయటకు చెప్పుకోలేక కుమిలిపోయే భర్తలు ఎందరో.. ఎక్స్ లోనో, పోలీస్ స్టేషన్ లోనో ఒక్క తప్పుడు కేసు పడితే.. కెరీర్ గోవిందా! విడాకులయ్యాక పిల్లల్ని చూడనివ్వకుండా కేవలం మెయింటెనెన్స్ డబ్బుల కోసం మాత్రమే వాడుకునే 'ఏటీఎం' మిషన్లుగా మగాళ్లు మారుతున్నారట. ఆఫీసు ఒత్తిళ్లు, సామాజిక అంచనాలు తట్టుకోలేక దేశంలో పురుషుల ఆత్మహత్యల శాతం రాకెట్‌లా దూసుకెళ్తుంటే.. "అయ్యో పాపం" అనే నాథుడే కరువయ్యాడని పురుషుల హక్కుల సంఘాలు గొంతు చించుకుంటున్నాయి. ఒకవేళ దేవుడు కరుణించి అంటే పార్లమెంట్ ఒప్పుకొని ఈ కమిషన్ ఏర్పాటైతే.. మగాళ్లకు ఒక 'సేఫ్ జోన్' దొరుకుతుంది. "మా ఆవిడ నన్ను రోజుకు పదిసార్లు తిడుతోంది సార్" అని ఏడ్చే భర్తలకు ఉచితంగా టిష్యూ పేపర్లు, మానసిక ధైర్యం ఇస్తారు. ఉచిత న్యాయ సహాయం కింద తప్పుడు కేసుల నుంచి ఎలా తప్పించుకోవాలో లాయర్లతో ఫ్రీగా సలహాలు ఇప్పిస్తారు. అలిగిన భర్తలకు, అత్తగారి వేధింపులకు గురయ్యే అల్లుళ్లకు ఇదొక పెద్ద దిక్కు అవుతుంది."మేమేదో మహిళల హక్కులను లాగేసుకుందామని చూడట్లేదు బాబోయ్! వాళ్ల చట్టాలు వాళ్లకుండనివ్వండి.. మాకు కనీసం ఒక చిన్న కంప్లైంట్ బాక్స్ అయినా ఇవ్వండి" అని బిల్లు ప్రతిపాదకులు చేతులు జోడించి మరీ చెప్తున్నారు. చట్టం అవుతుందా.. లేక చాయ్ బిస్కెట్ ముచ్చటవుతుందా? మన దేశ పార్లమెంట్ చరిత్ర చూస్తే 'ప్రైవేట్ మెంబర్ బిల్లులు' చట్టాలుగా మారడం అనేది.. లాటరీలో కోటి రూపాయలు తగలడం కంటే అరుదు. కాబట్టి ఈ బిల్లు రేపో మాపో చట్టం అయిపోయి, మగాళ్లందరికీ రక్షణ వచ్చేస్తుందని పగటి కలలు కనడం కాస్త అత్యాశే అవుతుంది. అయినప్పటికీ "మగాడికి కూడా మనసుంటుంది, వాడికీ కష్టాలొస్తాయి" అనే ఒక టాపిక్ మీద పార్లమెంట్ లో చర్చ జరగడమే ఒక పెద్ద అద్భుతం. మరి ఈ పురుషుల కమిషన్ ముచ్చట ఎంతవరకు వెళ్తుందో అధికార పక్షం దీనిపై ఎలాంటి 'పంచ్‌లు' వేస్తుందో చూడాలి. అంతవరకు.. ఆల్ ది బెస్ట్ మగాళ్లూ! మీ బాధలను వినడానికి కనీసం ఒక బిల్లు అయినా పుట్టుకొచ్చింది, సంతోషించండి.. ఇది పద్ధతి కాదు.. ఇది విధానం కాదు.. దీనికి పాడాలి చరమగీతం అన్నట్టుగా మాట్లాడుతున్నారు.ఇటీవల కాలంలో మగవాళ్ళను ప్రియురాళ్లు, భార్యలు చంపేస్తున్న నేపథ్యంలో.. ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పెళ్లి చేసుకోవాలంటే మగవాళ్ళు భయపడిపోతున్నారు. అసలు ఇలా కూడా జరుగుతుందా.. ఇలా ప్రాణాలు తీస్తుంటే ఇక పెళ్లిళ్లు ఎందుకు చేసుకోవాలని మగవాళ్ళు ప్రశ్నిస్తున్నారు. ఒంటరి జీవితమే బాగుంటుందని.. ఒంటరిగా మిగిలిపోవడమే గొప్పగా ఉంటుందని భావిస్తున్నారు. మగవాళ్ళ బాధలు చూడలేక కొన్ని సందర్భాలలో రాజకీయ నాయకులూ స్పందిస్తున్నారు. తాజాగా అశోక్ కుమార్ అనే రాజ్యసభ సభ్యుడు పెద్దల సభలో కీలక వ్యాఖ్యలు చేశాడు. మగవాళ్ళ మీద రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని.. మగవాళ్ళను చంపేస్తున్నారని.. మగవాళ్ళ ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని.. చెబుతూ.. మగ వాళ్లకు కూడా కమిషన్ ఏర్పాటు చేయాలని.. ఆడవాళ్ళ నుంచి మగవారిని కాపాడాలని ఆయన సాక్షాత్తు పెద్దల సభలో వ్యాఖ్యానించడం విశేషం. అయితే ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల మెజారిటీ ప్రజల నుంచి సానుకూల ప్రకటన రావడం గమనార్హం.

# అంతర్జాతీయ వేదికపై భారతీయ కీర్తి పతాకం

- అమెరికాలో 'బెస్ట్ వరల్డ్ విస్కీ'గా 'కడంబ'
- అమెరికా 250వ స్వాతంత్ర్య సంబరాల్లో మెరిసిన గోవా 'సింగిల్ మాల్ట్'




అమెరికా జులై 11 భారత శక్తి: అమెరికా తన 250వ స్వాతంత్ర్య వార్షికోత్సవం (సెమీక్విన్‌సెంటెనియల్) జరుపుకుంటున్న వేళ, భారతీయ నైపుణ్యానికి అంతర్జాతీయ వేదికపై అరుదైన గుర్తింపు లభించింది. గోవాకు చెందిన 'చియర్స్ గ్రూప్' తయారు చేసిన 'కడంబ' (Kadamba) ఇండియన్ సింగిల్ మాల్ట్ విస్కీ, ప్రతిష్ఠాత్మక 'జాన్ బార్లీకార్న్ అవార్డ్స్'లో "బెస్ట్ వరల్డ్ విస్కీ" కిరీటాన్ని దక్కించుకుంది. ప్రపంచ విస్కీ పటంలో భారతీయ పానీయాల సత్తా ఏంటో ఈ అవార్డు మరోసారి నిరూపించింది.

### - చరిత్రను మలచిన 'షాంపేన్ బ్యారెల్' టెక్నాలజీ

ప్రపంచంలోనే మొట్టమొదటి 'షాంపేన్ బ్యారెల్ ఫినిష్డ్' సింగిల్ మాల్ట్‌గా కడంబ ప్రత్యేకతను చాటుకుంది. గోవాను పాలించిన పురాతన కడంబ రాజవంశం పేరు మీదుగా రూపొందించబడిన ఈ విస్కీ, భారతీయ సంప్రదాయ వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో జోడించి తయారు చేశారు.
ఈ విజయం వెనుక ఉన్న ప్రధాన రహస్యం చియర్స్ గ్రూప్ అనుసరిస్తున్న 'హ్యూమిడిటీ ఏజింగ్ ప్రాసెస్' (తేమ ఆధారిత పరిపక్వత విధానం). భారతదేశంలోని ఉష్ణమండల వాతావరణం మాల్ట్ స్పిరిట్స్ వేగంగా పరిపక్వత చెందడానికి దోహదపడుతుంది. దీనివల్ల విస్కీకి అద్భుతమైన రుచి, గాఢత లభిస్తాయి.

### - జ్యూరీ ప్రశంసల వెల్లువ

జాన్ బార్లీకార్న్ అవార్డ్స్ జ్యూరీ, కడంబ విస్కీని రుచి చూసి మంత్రముగ్ధులయ్యారు. దీని రుచిని వారు ఇలా అభివర్ణించారు:
రుచి: ముదురు క్యారమెల్, వెన్నెల సువాసనలతో కూడిన మృదువైన అనుభూతి.
ప్రత్యేకత: బ్రియోష్ బ్రెడ్, బ్రౌన్ బట్టర్ రుచులు, చివర్లో ఫడ్జ్ (Fudge) లాంటి తీపి ముగింపు దీనిని ఒక 'మాస్టర్ పీస్'గా నిలబెట్టాయి.

### - గర్వకారణం: సంస్థ ప్రతినిధుల స్పందన

ఈ విజయంపై చియర్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు డా. మోహన్ కృష్ణ బాలివాడ మాట్లాడుతూ, "కడంబ షాంపేన్ ఎడిషన్ పానీయాల ప్రపంచంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది.
ప్రపంచవ్యాప్త విస్కీ అభిమానులకు అత్యుత్తమ నాణ్యతను అందించాలన్న మా నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనం" అని పేర్కొన్నారు. గ్రూప్ సీఈఓ అశ్విన్ బాలివాడ స్పందిస్తూ, "అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచడం మాకు గర్వకారణం" అని తెలిపారు.

### - భారత్-అమెరికా సంబంధాలకు ప్రతీకగా...

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రవాసులు ఈ విజయాన్ని ఒక సాంస్కృతిక విజయంగా అభివర్ణిస్తున్నారు.
అమెరికన్ మార్కెట్‌లో విస్కీ నిపుణులు సైతం కడంబ నాణ్యతను కొనియాడుతుండటం, భారతీయ బ్రాండ్లు ప్రపంచ స్థాయి స్కాచ్ విస్కీలకు గట్టి పోటీనిస్తున్నాయనడానికి నిదర్శనం. అమెరికా 250వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డు లభించడం, రెండు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు ఒక మధురమైన మలుపుగా నిలుస్తోంది.

# ఓటరు జాబితా సవరణ గడువులోగా నమోదు చేసుకోండి

- బడంగ్‌పేట్ సర్కిల్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (SI=-2026) పై మీడియా సమావేశం.
- జూలై 24లోపు ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు తొలగింపునకు అవకాశం: అధికారులు హెచ్చరిక






బడంగ్‌పేట్, జూలై 11: భారత శక్తి, భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ' (Special Intensive Revision - SIR 2026) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఓటరు జాబితాను మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు ఈ వివరాలను వెల్లడించారు.

### - హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు

ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, బడంగ్‌పేట్ ఏఈఆర్ఓ (AERO) పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో సందేహాలు ఉన్నా, ఓటరు జాబితాకు సంబంధించిన వివరాలు కావాలన్నా ప్రజలు ఈ హెల్ప్‌డెస్క్‌లను ఆశ్రయించవచ్చని సూచించారు. వాలంటీర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తారని పేర్కొన్నారు.

### - జూలై 24 తుది గడువు

అర్హులైన ఓటర్లందరూ తమ వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి, సంబంధిత బూత్ స్థాయి అధికారికి (BLO) ఈ నెల 24వ తేదీలోపు తప్పనిసరిగా సమర్పించాలని అధికారులు స్పష్టం చేశారు. గడువులోగా ఫారాలు సమర్పించని పక్షంలో, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వారి ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, తద్వారా జాబితా నుండి పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### - ప్రజా భాగస్వామ్యం అవసరం

ఓటరు జాబితా సవరణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా మీడియా సహకరించాలని అధికారులు కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో బాధ్యతగా భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

### - ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు:


ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం-50 ఎన్నికల నమోదు అధికారి (ERO) ఎన్. జగదీశ్వర్ రెడ్డి, బడంగ్‌పేట్ సర్కిల్-16 ఏఈఆర్ఓ (ఇూజు-ూ) వి. సమ్మయ్య, మహేశ్వరం నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ యు. నరేష్, ఇతర కార్యాలయ సిబ్బంది మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసిన పున్న నిర్మల గణేష్ నేత





**ఎల్బీనగర్, జూలై 11 (భారత శక్తి):**మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీమతి పున్న నిర్మల గణేష్ నేత లక్ష్మీ నగర్ కాలనీలో సూపర్వైజర్, బీఎల్‌ఓలు ఏఈఆర్‌ఓలతో కలిసి ఎన్యుమరేషన్ ఫారాలను ప్రజలకు అందజేయడంతో పాటు, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ )గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హుడైన పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్‌ఓలను సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకుని, గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించాలని శ్రీమతి పున్న నిర్మల గణేష్ నేత కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మినగర్ కాలనీ ఎస్బిఐ కాలనీ, విజయపురి కాలనీవాసులు బీఎల్‌ఓలు 45 నుండి 55 బూత్ ల బీఎల్‌ఏలు తదితరులు పాల్గొన్నారు




## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



మంచిర్యాల ప్రతినిధి, జూలై 11 ( భారత శక్తి): కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఆబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, ఆబ్కారీ మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు చాణక్య, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.


# రైతును రాజు చేయాలన్నదే ప్రజాప్రభుత్వం లక్ష్యం.

**ఖమ్మం రైతు ఆశీర్వాద సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.**




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జులై 11(భారత శక్తి) రైతును రాజు చేయాలన్నది ప్రజా ప్రభుత్వం లక్షమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం సాయంత్రం ఖమ్మం జిల్లాలో రైతు బంధు నిధుల కార్యక్రమం రైతు ఆశీర్వాద సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, చెప్పినట్టుగానే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశామని చెప్పారు. 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతులకు అందించామన్నారు. రెండో విడతగా ఈరోజు మిగిలిన రైతులకు డబ్బులు అందించామని వివరించారు. రైతులకు ఇప్పటికే రైతు రుణమాఫీ, పంట నష్ట పరిహారం, ఉచిత విద్యుత్ ద్వారా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజాప్రభుత్వం ప్రతి నెలా సగటున 5525 కోట్ల చొప్పున ఇప్పటివరకు 1 లక్షా 70 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి ఖర్చు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, తహసిల్దార్ లక్ష్మణ్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో స్వయంగా సర్ ఫారమ్ నింపిన ఎంపీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 11 (భారత శక్తి):ప్రజాస్వామ్యానికి ఓటే బలం, ప్రతి అర్హుడి ఓటు హక్కు సురక్షితంగా ఉండాలనే సంకల్పంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తాండూర్‌లో నిర్వహిస్తున్న సర్ సర్వేలో స్వయంగా పాల్గొన్నారు. ప్రజల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను తెలుసుకుని, తన స్వహస్తాలతో సర్ ఫారమ్‌లను నింపుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది. ఒక్క అర్హుడి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించడం మనందరి బాధ్యత" అని అన్నారు.అనంతరం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన ఎంపీ, అక్కడ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రతి చిన్నారికి పోలియో నివారణ చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచిస్తూ, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల మధ్యే ఉంటూ వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేసిన ఎంపీ వంశీకృష్ణ, సర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయబద్ధంగా సాగాలని అధికారులను కోరారు.

## బానోతు వెంకటి కుటుంబాన్ని పరామర్శించిన-రమేష్ రెడ్డి



సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి) జూలై 11: సూర్యాపేట నియోజకవర్గం ఈరోజు చివ్వేంల మండలం జగన్ నాయక్ తండా గ్రామంలోని ఏ చర్ల ముత్యాలమ్మ కమిటీ చైర్మన్, సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి బానోతు వెంకటి నెల రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు.ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మోగదాల లక్ష్మణ్ గౌడ్,తిక్కల ఆంజనేయులు, వార్డు మెంబర్ తేజావత్ రమేష్,మాజీ వార్డ్ నెంబరు సైదులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనెల లింగయ్య, కుంభం వెంకన్న దేవుల బాలాజీ సైదా, సింగారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రత్యేక దృష్టి

**బి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు సేకరించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 11 (భారత శక్తి )సోన్, లక్ష్మణచందా మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్.ఐ.ఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సోన్, లక్ష్మణచందా మండలాల్లో పర్యటించి, జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ఫారమ్‌లను సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లు ఫారమ్‌లు నింపే సమయంలో అధికారుల సహకారం అందించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ.లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. రోజువారీగా నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని సూచించారు.
అనంతరం లక్ష్మణచందా మండలం పార్‌పల్లి గ్రామంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ చేసిన ఫారమ్‌లు, ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులు, పూర్తి చేసిన డిజిటలైజేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని, తప్పులు లేని జాబితా రూపకల్పనకు కృషి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.
ఈ పర్యటనలో తహసిల్దార్లు సంతోష్, సరిత, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అది కాళేశ్వరం కాదు...కూలేశ్వరం

- బిల్లా-రంగా తరహాలో బావ--బామ్మర్దుల రాజకీయ డ్రామాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో- ఒకటో తేదీనే -ఉద్యోగులకు జీతాలు
- విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ - పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి) జూలై 11: టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టించింది కాలేశ్వరం కాదు అది కూలేశ్వరం అని మాట్లాడుతూ, గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, సుమారు రూ. 8.20 లక్షల కోట్ల మేర ఆర్థిక విధ్వంసం సృష్టించారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీఆర్ఎస్ నాయకుల లక్ష్యంగా మారిందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాలన సాగిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు జీతాల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి జీతాలు చెల్లించడమే కాకుండా పెండింగ్ బకాయిలను కూడా క్లియర్ చేస్తోందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ నేతలు ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రూ.1.27 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీరు వచ్చేదని తెలిసినా, అంచనాలు పెంచి భారీ కమీషన్ల కోసం మేడిగడ్డ వద్ద నిర్మించారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు "కాళేశ్వరం" నుంచి "కులేశ్వరం"గా మారిపోయిందని, 50 టీఎంసీల నీటిని కూడా ఎత్తిపోసే సామర్థ్యం లేకపోయినా వేల కోట్ల అప్పులు రాష్ట్ర ప్రజలపై మోపారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను పూర్తిస్థాయిలో నింపితే పరిసర గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

హరీష్ రావు, కేటీఆర్‌లపై విమర్శలు గుప్పిస్తూ, వారిద్దరూ "బిల్లా-రంగా" తరహాలో పోటీ పడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.మూడు వారాల్లో కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేస్తానని చెప్పే హరీష్ రావు, గత తొమ్మిదేళ్లలో ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం వేల ఎకరాల ఫామ్ హౌస్‌లు ఎలా సంపాదించిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి నియోజకవర్గంలో 3,000 ఇందిరమ్మ ఇళ్లను రూ.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు.సూర్యాపేటకు కాళేశ్వరం ద్వారా నీళ్లు వచ్చాయని జగదీశ్ రెడ్డి చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, వాస్తవానికి జలయజ్ఞం కింద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఈ ప్రాంతానికి సాగునీరు అందిందని స్పష్టం చేశారు.త్వరలోనే కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను సరిచేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తామని, బీఆర్ఎస్ చేసిన ఆర్థిక నష్టాన్ని అధిగమిస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పటేల్ రమేష్ రెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లిస్తున్న రేవంత్ రెడ్డి

**తెలంగాణలో ఉత్త 17 కూడా గెలిచే పరిస్థితి కాంగ్రెస్కు లేదు**

**కన్నెపల్లి ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి**

**మాజీ రాజ్యసభ సభ్యులు- బడుగుల లింగయ్య యాదవ్**




సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి) జూలై 11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గు తెచ్చుకో తెలంగాణ రైతాంగాన్ని ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లిస్తున్నావ్ వచ్చే ఎన్నికల్లో 117 కాదు కదా ఉత్త 17 కూడా గెలవలేవని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.ఇటీవల ఖమ్మంలో జరిగిన సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించడం పట్ల శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. ఏదైనా సభ జరిగితే మీరు చేసింది చేయాల్సింది ఇచ్చిన హామీలు అమలు చేసినవి అమలు చేయాల్సినవి చెప్పాలి తప్ప సీఎం స్థాయిని మరచి బజారు వ్యక్తిగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అసలు కానే కానీ డీలిమిటేషన్లో 185 స్థానాలు అవుతాయంటూ అందులో తామే 119 గెలుస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీ దొంగ తెలివితేటలు ప్రజలకు అర్థమయ్యాయని వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో నువ్వు పడుతున్న ఫ్రస్టేషన్ ప్రజలు గమనిస్తున్నారని ఇప్పుడు ఎన్నికలు పెట్టిన కేసీఆర్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ను ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఆంధ్రకు 100 టీఎంసీల నీళ్లు మలిపావని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ఆన్ చేసి రెండు మూడు టీఎంసీల వరకు నీటిని లిఫ్ట్ చేసి గండమల్ల వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్న కేసీఆర్ కు పేరు వస్తుందని మొండివైఖరితో కన్నెపల్లి పంప్ హౌస్ ను ఆన్ చేయడం లేదన్నారు. మేడిగడ్డకు నీళ్లు వస్తే రామాలయంతో పాటు లక్ష ఎకరాలు మునిగిపోతుందని చెప్పడం తగదన్నారు. ఇప్పటికే ఆంధ్ర వాళ్ళు 27 క్యూసెక్కుల నీరు పోలవరం కు మళ్ళించి దాని ద్వారా ప్రకాశం బ్యారేజీ నింపి కాలువల్లో నీళ్లు తీసుకుపోతుంటే కండ్లు మూసుకున్నావని అన్నారు. హైదరాబాదులో ఫ్యూచర్ సిటీ పేరుతో నువ్వు నీ మంత్రులు భూముల దోపకం చేస్తూ సంపాదించి రాహుల్ గాంధీకి పంపుడు తప్ప ప్రజల కోసం చేసింది ఏమి లేదన్నారు. ఇక్కడ నీకే దిక్కులేదు అక్కడ రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. పరిపాలన చేతకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ వ్యాఖ్యలు చేస్తూ కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు జగదీశ్ రెడ్డి లను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. లిబిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లులి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవుళ్ళ మీద ఒట్టు వేయడం పరిపాటిగా మారిందని ఆయన ఒట్టివేయని దేవుడు ఉన్నాడా అని ప్రశ్నించారు. భద్రాచలం రాములోరి మీద గతంలోనే రేవంత్ రెడ్డి ఓటు వేసినాడని తెలంగాణలో 117 కాదు ఉత్త 17 కూడా గెలవలేదని అన్నారు. వ్యక్తులను విమర్శించడం రాజకీయం కాదని ఆంధ్రలో రెండు మూడు పంటలకు నీళ్లు తీసుకుపోతుంటే తెలంగాణలో రైతులకు ఎందుకు నీళ్లు ఇవ్వకుండా ఎండబెడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. లిమాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్‌లి మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో ఒక్క హామీ కూడా అమలు చేయని అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కన్నెపలి పంపు హౌస్ ను ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వవచ్చని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పినప్పటికీ నీళ్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడన్నారు. రేవంత్ రెడ్డి రోజులు లెక్కపెట్టుకో నీ ప్రెస్ స్టేషన్ చుస్తే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ సీఎం కావడం ఖాయమని తెలంగాణకు మంచి రోజులు వస్తాయని అర్థమవుతుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణలో దేవుడి లాంటి కెసిఆర్ ను వదులుకొని రేవంత్ రెడ్డిని ఎందుకు గెలిపించామా అని ప్రజలంతా బాధపడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఎప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులను తిట్టడమే పనిగా పెట్టుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేసాడన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా రైతులకు నీళ్లు ఇస్తే భద్రాచలం మునుగుతుందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు అన్ని వర్గాల వారికి హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ అమలు చేయలేని అసమర్ధుడివి అన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలు స్వర్ణ యుగాన్ని చూస్తే మూడేళ్ల నీ పాలనలో ప్రజలు గోస అనుభవిస్తున్నారన్నారు. మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం మాట్లాడుతూ నిన్న ఖమ్మంలో జరిగిన రేవంత్ రెడ్డి సభ పిచ్చోడితో తిరునాళ్లకు పోయినట్టు ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొంగ నీ కేసు బయట పడేసుకునేందుకు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని ఆంధ్రకు నీళ్లు ఇస్తూ తెలంగాణను ఎండబెడుతున్నావన్నారు. ఇప్పటికైనా కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీరిచ్చి తెలంగాణ రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో నీ కొడంగల్ లో కూడా నువ్వు గెలవలేవని గుర్తు పెట్టుకోవాలన్నారు. పదేళ్లపాటు తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షించి పాలన సాగించి ప్రపంచానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దిన మా నాయకులను మరోసారి నోటికొచ్చినట్లు మాట్లాడితే తెలంగాణలో నీ ప్రతి పర్యటనను అడ్డుకుంటామని ప్రజాక్షేత్రంలో నిన్ను దోషిగా నిలబెట్టి వెంటాడి తన్ని తరుముతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బండారు రాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వే, రీసర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి.

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జులై 11 (భారత శక్తి) రాష్ట్రంలో భూముల సర్వే, రీసర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూముల సర్వే, రీసర్వే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ మ్యాపులు లేని గ్రామాలకు మ్యాపులు తయారు చేసేందుకు సర్వేను చేపట్టినట్లు వివరించారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో అత్యాధునిక సాంకేతికత వినియోగించి రీసర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సర్వే, రీసర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని చెప్పారు. కలెక్టర్లు స్వయంగా ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వే, రీసర్వే లను వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి) జూలై 11: సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన నివాసంలో పెన్‌పహాడ్ మండలం మేఘ్య తండా గ్రామ పంచాయతీ లో గంగలి తండా లో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కేంద్రాలని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి అవసరాలు, సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతతో కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా నిరంతరం సహకారం అందిస్తానని పేర్కొన్నారు.అనంతరం మేఘ్య తండా సర్పంచ్ భూక్య రాజు నాయక్ మాట్లాడుతూ, మార్చి 25న దేవాలయ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈరోజు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణానికి ఆయన అందించిన సహకారానికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పటేల్ రమేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోతు వరలక్ష్మి వెంకన్న, సిద్దు, శోభన్, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాముడు హుండిచోరి పై భక్తుడి మౌన పోరాట దీక్ష.

- ఇల్లంతకుంట మండలం రామోజీపేట రామాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి .హనుమంతరావు మౌన దీక్ష.
- ఓట్ చోరీ..నోట్ చోరీ...హుండీ చోరీ అంటూ సంచలన వ్యాఖ్యలు.
- విహెచ్పి ఆర్ఎస్ఎస్ ఎందుకు నోరు మెదపడం లేదంటూ సూటి ప్రశ్న.
- భద్రాచలం, జంతర్ మంతర్ వద్ద కూడా మౌన దీక్షలు.
- ప్రజలు ఆలయాల వద్ద నిరసన దీక్షలు చేయాలని పిలుపు.
- సిబిఐ విచారణకు డిమాండ్.

భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూలై 11: అయోధ్య రామాలయంలో హుండీ చోరీ విషయం భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని కేంద్రం తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రామోజీ పేట హనుమాన్ దేవాలయం వద్ద మౌన పోరాట దీక్షను చేపట్టారు. 35 నిమిషాల మౌన దీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది రాజకీయాల కోసం చేసే దీక్ష కాదని రాముడి కోసం హనుమంతుడు చేస్తున్న నిరసన దీక్ష అని వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా రాముడి హుండీ చోరి విషయంలో భక్తుడిగా చేస్తున్న మౌన పోరాట దీక్ష అని అన్నారు. ప్రజల బాగుకోసం వనవాసం చేసిన రాముడి సంబంధించిన ఆస్తులకే రక్షణ లేకపోవడం భక్తుడిగా బాధ కలిగించిందని అన్నారు. తిరుపతి లాంటి ఆలయాలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి భక్తులు వస్తారని ప్రతి పైసాకు అక్కడ లెక్క ఉంటుందని తెలిపారు. అయోధ్య రామాలయం హుండీ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి లెక్కలు లేకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు.

వెండి బంగారు ఇటుకలతో పాటు భక్తులు కానుకల రూపంలో అందించిన విరాళాలపై భక్తులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. వందల కోట్లలో హుండీ డబ్బులు మాయమైన మౌనం వహించడం ప్రధాని మోడీ అమిత్ షా, యోగి మౌనం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తామే హిందువులం అంటూ చెప్పుకుంటున్న విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాముడికి భక్తులు ఇచ్చిన విరాళాలు మాయమైన ప్రశ్నించక మౌనం వహించడంపై మండిపడ్డారు. బి.జె.పి ఆఖరికి ఓట్ చోరీ నోట్ చోరీ నుంచి హుండీ చోరీ దాకా వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉండే సీట్ కాకుండా హుండీ చోరీపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వీలున్నచోట రాష్ట్రవ్యాప్తంగా భక్తులు ప్రతి ఆలయంలో కనీసం 10 నిమిషాలైనా మౌన దీక్షలు చేసి తమ నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. తాను త్వరలో భద్రాచలం రాముని గుడిలో మౌన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈనెల 20న దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కూడా మౌన దీక్షలు చేస్తాని స్పష్టం చేశారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో భక్తుడిగా తాను కూడా అయోధ్య రామాలయానికి విరాళాలు ఇచ్చానాని గుర్తు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న హుండీ చోరీ విషయంలో నిష్పక్షపాతంగా కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 11(భారత శక్తి)ఖానాపూర్ పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా అదనపు కలెక్టర్, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు అంతా తప్పనిసరిగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఎస్ఐఆర్ ఫారములను తిరిగి తీసుకుని, గడువులోగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా కొనసాగించాలన్నారు. ఫారము పూరించుటలో బిఎల్ఓ లు సహకారం అందించాలని తెలిపారు.ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది- ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట మంత్రి పొన్నం ప్రభాకర్






సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి) జూలై 11:తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజుర్నగర్ లో 3.52కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట ఆహార పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, 35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చామని అన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తదుపరి ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు, మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్‌నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత పట్టణ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలో ఘనంగా ‘తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్’



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 11(భారత శక్తి) తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ‘తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్’ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లకు ఆధునిక శిక్షణా విధానాలు, ఫిట్‌నెస్, స్పోర్ట్స్ సైన్స్, పోషకాహారం, గాయాల నివారణపై నిపుణులు అవగాహన కల్పించారు. క్రీడలలో ప్రతిభను మెరుగుపరచేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఉప సంచాలకులు సుజాత, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, వైఐపీఈఎస్‌యూ జిల్లా నోడల్ అధికారి శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రవీందర్ గౌడ్, కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శాతవాహన నగర్ కాలనీలో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని పరివేక్షించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్పల్లి, జూలై 11(భారత శక్తి ): ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, కాలనీ ప్రెసిడెంట్ పి.రత్న ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎమ్.బాబురావు, ప్రధాన కార్యదర్శి ఎమ్.యాదిరెడ్డి, కె.వెంకటరావు, ఎస్.రామనాథము, కె.రామకోటేశ్వర రావు, ఎస్. హనుమంత రాజు, వి.రామ మోహన్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ, శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ, శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



ఖుత్బుల్లాపూర్, జూలై 11(భారతశక్తి ) జీడిమెట్ల గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ, శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ, శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన హన్మంతన్న, అమ్మవార్ల అనుగ్రహం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అనంతరం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను అభినందిస్తూ, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిన్నారం జీవన జ్యోతిర్లింగాలయ ప్రాంగణంలోభారీ అజీమల్లశివుని విగ్రహ నిర్మాణం

## నాలుగు లక్షల సొంత నిధులతో శివుని విగ్రహ నిర్మాణానికి విరాళం అందించిన 4 వ వార్డ్ కౌన్సిలర్ బురెడ్డిగారి స్వప్న రాజేందర్ రెడ్డి



జిన్నారం మున్సిపల్, జూలై 11 (భారత శక్తి న్యూస్): గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిర్మాణంలో ఉన్న భారీ విగ్రహం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణాన్ని పరిశీలించేందుకు గ్రామానికి జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి, విగ్రహవిరాళ దాత నాలుగో వార్డ్ కౌన్సిలర్ బురెడ్డి గారి స్వప్న రాజేందర్ రెడ్డి, శివాలయ కమిటీ చైర్మన్ బుక్క శ్రీకాంత్, గ్రామ పెద్దలు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువకులు, సామాజిక సేవకులు, భక్తులు కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ పనులు పరిశీలించిన అనంతరం జిన్నారం నాలుగో వార్డ్ కౌన్సిలర్ బురెడ్డి గారి స్వప్న రాజేందర్ రెడ్డి నిర్మాణ పనులకు ఒక్క లక్ష 50వేల రూపాయలు గ్రామ పెద్దల సమక్షంలో కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూవిగ్రహ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు భక్తులు, సందర్శకులు అధిక సంఖ్యలో వస్తారని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల సహకారంతో నిర్మాణం వేగంగా కొనసాగుతుండటం అభినందనీయమని పేర్కొన్నారు. నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ నాల్గవ వార్డు కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... జిన్నారంలో ఏర్పాటు చేసిన ఇలాంటి ఆధ్యాత్మిక నిర్మాణాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలంతా కలిసి నిర్మాణానికి ఆర్థిక, శ్రమదాన రూపంలో సహకరించాలని పిలుపునిచ్చారు. నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామస్తుల సహకారంతో విగ్రహ నిర్మాణం ఆశించిన దానికంటే వేగంగా కొనసాగుతోందని తెలిపారు. త్వరలో మిగిలిన పనులు పూర్తి చేసి ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నిర్మాణానికి ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింహారెడ్డి, బురెడ్డి గారి రాజేందర్ రెడ్డి,నీలం నరసింహ, వంగేటి రాజిరెడ్డి, పని భూషణ్ గుప్తా, నరసింహ రెడ్డి, గవిన్లవెంకట్ రెడ్డి, బుక్క బిక్షపతి, గాండ్ల బ్రహ్మేంద్ర, దప్పు జగన్, కమిటీ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహ నిర్మాణానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# ఇమామ్ నగర్‌లో ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మున్సిపల్, జూలై 11 (భారత శక్తి న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపల్ పరిధి ఇమామ్ నగర్ గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవతల ఆలయాలు ప్రజల విశ్వాసానికి ప్రతీకలని, వాటి అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి.వెంకటేశం గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్,స్థానిక ప్రజాప్రతినిధులు, జగన్ రెడ్డి, ఆది రామకృష్ణ, నాయి కోటి రాజేష్, మంద రమేష్, నాయకోటి భీమ్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సొమ్ము మాది,సోకు బీ ఆర్ ఎస్ పెద్ది సుదర్శన్ రెడ్డి ది

పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా 2016-17 లో 154 వేయించి అప్పటి సివిల్ సప్లై చైర్మన్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా తమను నిండా ముంచాడని నర్సంపేటకు చెందిన శ్రీ లక్ష్మీ బోర్వెల్స్ యజమాని మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ది సుదర్శన్ రెడ్డి దాదాపు పది సంవత్సరాలుగా ఒక్క రూపాయి చెల్లించకుండా తమను అప్పుల పాలు చేశాడని అన్నారు. ఇదే విషయమై కేటీఆర్ ని కలుస్తే తమ ప్రభుత్వం మళ్ళీ వచ్చాక చెల్లిస్తామని, హరీష్ రావు ని కలిస్తే మీకు బస్సు కిరాయిలకు కూడా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటారో చేసుకోండి అని, కేసిఆర్ ఫామ్ హౌస్ దగ్గరికి వెళితే లోపటికి కూడా రాకుండా గెంటేస్తున్నారని అన్నారు. సుమారు కోటి రూపాయలు అప్పుచేసి వేసిన బోర్వెల్స్ ఈరోజు తెచ్చిన వడ్డీలతో కలిపి 15 కోట్ల రూపాయల నష్టం మిగిల్చింది అని,తమ ఇల్లు పొలాలు అమ్ముకొని తమ ఉమ్మడి కుటుంబం రోడ్డు మీద పడ్డామని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని తమ నష్టపోయిన డబ్బులు ఇప్పించాలని అలాగే పెద్ది సుదర్శన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రేగొండ గోరి కొత్తపల్లి మండలంలో రూ.2.50 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



రేగొండ, జూలై 11 (భారత శక్తి) భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ గోరి కొత్తపల్లి మండలాలలో పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. రూపిరెడ్డిపల్లి, పోచంపల్లి, మడతపల్లి, పొనగండ్ల, గుడిపల్లి, పెద్దపల్లి, గడిపల్లి, రేగొండ, రావులపల్లి, జూబ్లీ నగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. అలాగే దమ్మన్నపేట గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనుల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సుమారు రూ.3.50 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మెరుగైన రోడ్డు కనెక్టివిటీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో యాదాద్రి దేవస్థానం

**సాధారణ భక్తుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట**

**ట్రస్టు బోర్డు నూతన చైర్మన్ ఎం.సత్యనారాయణ రెడ్డి**



భారత శక్తి, జూలై 11 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నూతన పాలకమండలి కొలువుదీరిన అనంతరం శనివారం స్థానిక ప్రెసిడెన్షియల్ సూట్ లో ట్రస్టు బోర్డు మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డు చైర్మన్ పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తరహాలో యాదగిరిగుట్ట ఆలయాన్ని తీర్చుదిద్దుతామని పేర్కొన్నారు. ఏ విధంగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలనే విషయంపై పాలకమండలిలోని ప్రతీ సభ్యుడు కూడా ఎంతో కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఉండేలా చూస్తామన్నారు. భక్తులు బస చేయడానికి సరపడా సౌకర్యాలు లేవనే అంశం బోర్డు దృష్టికి వచ్చిందని అట్టి సౌకర్యాల కల్పనకు ఏం చర్యలు చేపట్టాలో తదుపరి బోర్డు సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. టిటిడి తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానాన్ని అభివృద్ధి చేయడానికి కూడా కావలసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఉన్నట్లుగా కొండపైన వసతి సదుపాయాల గురించి చర్చ జరిగిందనీ అందుకు సంబంధించి సిఎంతో చర్చించి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా కొండపైన విష్ణుపుష్కరిణి, భక్తులకు బస్సుల సమస్యల వంటివి కొన్ని అంశాలు మా దృష్టికి వచ్చాయని అన్ని సమస్యలను బోర్డు సభ్యులందరం కలిసి చర్చించి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# కొలువుదీరిన యాదగిరిగుట్ట దేవస్థాన నూతన పాలకవర్గం

**పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపి చామల**

**ఆలయాన్ని దేశానికే తలమానికంగా మార్చాలని నూతన ట్రస్టు బోర్డుకు సూచించిన మంత్రి**



భారత శక్తి, జూలై 11 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి): తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన నూతన పాలకవర్గం శనివారం కొలువుదీరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సమక్షంలో ఆలయ ముఖ మండపంలోని బంగారు వాకిలి వద్ద నూతన పాలక మండలి ఛైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందిస్తూ, దేశవ్యాప్తంగా భక్తులకు ఆదర్శ క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలక మండలి సమిష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్, సభ్యులు అంకితభావంతో పనిచేస్తూ ఆలయ అభివృద్ధి, పారదర్శక పాలన, భక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, పాలక మండలి సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి దేవస్థానం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి తొలి పాలకమండలిగా ఛైర్మన్, సభ్యులపై ఉండే అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు యాదగిరిగుట్టను దేశంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండాసురేఖ యాదగిరిగుట్ట నూతన పాలకమండలికి సూచించారు. పాలకమండలి ప్రమాణ స్వీకారం అనంతరం ఛైర్మన్ మరియు సభ్యులకు పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదం, చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, పాలకమండలి ఎక్స్ అఫీషియో సభ్యులు దేవాదాయ కమీషనర్ ఎం హనుమంతరావు, ఆలయ ఈవో జె భవానీ శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# APAIMS 2.0 ద్వారా పారదర్శకంగా యూరియా, డీఏపీ పంపిణీ

– రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు : జిల్లా కలెక్టర్



కడప, జూలై 11 (భారత శక్తి ): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా మరియు అవినీతి రహితంగా అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన APAIMS 2.0 (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం ) ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలో యూరియా మరియు డీఏపీ ఎరువుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 8, 2026 నుండి జిల్లాలోని 274 ప్రైవేట్ ఎరువుల డీలర్లు, 11 DCMS కేంద్రాలు, 8 PACS కేంద్రాలు మరియు 393 రైతు సేవా కేంద్రాల (RSKs) ద్వారా APAIMS 2.0 యాప్ సహాయంతో రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతోంది.

ఇప్పటివరకు 1,26,614 యూరియా బ్యాగులు (5,697.72 మెట్రిక్ టన్నులు) మరియు 17,134 డీఏపీ బ్యాగులు (771.09 మెట్రిక్ టన్నులు) కలిపి మొత్తం 1,43,748 ఎరువుల బ్యాగులు పంపిణీ చేయగా, 32,959 మంది రైతులు లబ్ధి పొందారు.

జిల్లాలోని 187 రైతు సేవా కేంద్రాల ద్వారా 62,937 యూరియా బ్యాగులు, 4,397 డీఏపీ బ్యాగులు రైతులకు అందించగా, 16,036 మంది రైతులు ప్రయోజనం పొందారు. అదేవిధంగా PACS మరియు ఐజమీ కేంద్రాల ద్వారా 347.20 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేయబడ్డాయి.

ప్రస్తుతం జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా తగిన నిల్వలు అందుబాటులో ఉన్నాయి. మార్క్‌ఫెడ్ గిడ్డంగులు, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద కలిపి యూరియా 13,884.385 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3,491.436 మెట్రిక్ టన్నులు నిల్వలో ఉన్నాయి. రైతులు ఎరువుల కొరతపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. APAIMS 2.0 వల్ల రైతులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు రైతు భూమి, పంట వివరాల ఆధారంగా ఎరువుల పంపిణీ జరగడంతో అర్హులైన రైతులకు మాత్రమే ఎరువులు అందుతాయి. ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత ఏర్పడి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుంది. రైతు కొనుగోలు వివరాలు డిజిటల్ రూపంలో నమోదు కావడంతో భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల అమలుకు ఉపయోగపడుతుంది. రైతు ఎక్కడ ఎప్పుడు ఎంత ఎరువు కొనుగోలు చేశారనే సమాచారం సురక్షితంగా నమోదు అవుతుంది. జిల్లాలో ఎరువుల నిల్వలు, వినియోగం, అవసరాలను ప్రభుత్వం రియల్‌టైమ్‌లో పర్యవేక్షించగలదు. రైతు సేవా కేంద్రాలు, PACS, DCMS మరియు ప్రైవేట్ డీలర్లలో ఒకే విధానంలో ఎరువుల పంపిణీ జరుగుతుంది. ఆధార్ ధృవీకరణతో నకిలీ లావాదేవీలకు అవకాశం ఉండదు. ఆండ్రాయిడ్ మొబైల్ లేని రైతుల కోసం ఎల్1 బయోమెట్రిక్ పరికరాల ద్వారా ఓటీపీ అవసరం లేకుండానే ఎరువులు అందించే ఏర్పాట్లు చేయబడ్డాయి. కౌలు రైతులు, ఇనాం, ఎండోమెంట్ మరియు నాన్-వెబ్‌ల్యాండ్ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు కూడా ప్రత్యేక ఎడిట్ సదుపాయం ద్వారా ఎరువులు అందజేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఇలాంటి భూములు అన్నీ కలిపి మొత్తం 815 ఎకరాలకు సరిపడా యూరియా పంపిణీ చేయడం జరిగినది. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో నిల్వలను నిర్వహిస్తోంది.

**అవగాహన కార్యక్రమాలు**

APAIMS 2.0పై రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలు, మండల వ్యవసాయ కార్యాలయాల్లో పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ప్రతి గ్రామంలో రైతులకు APAIMS 2.0 వినియోగంపై అవగాహన కల్పించబడింది. ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో కూడా రైతులకు ప్రత్యక్షంగా యాప్ వినియోగం, ఎరువుల పంపిణీ విధానం, ప్రభుత్వ సేవలపై వివరించడం జరుగుతుంది. పర్యవేక్షణ మరియు చర్యలు జిల్లా, మండల స్థాయిలలో ప్రత్యేక సాంకేతిక బృందాలను ఏర్పాటు చేసి APAIMS 2.0 అమలును నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందంతో సమన్వయం చేసి పరిష్కరిస్తున్నారు. ప్రైవేట్ డీలర్లు, రైతు సేవా కేంద్రాలు, గ్రూజా, ఐజమీ కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తున్నారు. ప్రతి యూరియా, డీఏపీ విక్రయాన్ని APAIMS 2.0 మరియు IFMSలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

APAIMS 2.0 ద్వారా నమోదు చేయకుండా ఎరువులు విక్రయించడం, గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరలకు విక్రయించడం, రైతులపై అనవసర ఎరువులు లేదా పురుగుమందులు బలవంతంగా కొనుగోలు చేయించడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాస్థాయిలో ప్రత్యేక సాంకేతిక బృందాలు ఇప్పటివరకు 50 ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి మరియు మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు వారు 192 షాపులను తనిఖీ చేసి తగు సూచనలను వారికి ఇవ్వడం జరిగినది. ఇప్పటివరకు జిల్లాలో 2 ఎరువుల డీలర్ల లైసెన్సులు సస్పెండ్ చేయగా, 8 మంది డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. రైతులు ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయించినా, బలవంతపు అమ్మకాలు చేసినా లేదా APAIMS 2.0 నిబంధనలు ఉల్లంఘించినా వెంటనే సంబంధిత మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు లేదా జిల్లా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఏవైనా ఫిర్యాదులు లేదా సూచనలు ఉంటే, దయచేసి టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి 8500277776 రైతులకు సకాలంలో, పారదర్శకంగా, నాణ్యమైన ఎరువులు అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కరోనాకు అడ్డుకట్ట వేయండి

- **కలెక్టర్, డీఎంహెచ్ వోకు ఫోన్లో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం**
- **కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ నిబంధనలు అమలు చేయండి**
- **రద్దీ ప్రాంతాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి చేయండి**
- **వియత్నాంలో కడప వాసి దుర్మరణంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి**
- **బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**
- **ఎప్పటికప్పుడు విదేశాంగ అధికారులతో మాట్లాడుతున్నాం : మంత్రి సవిత**



కడప, జూలై 11(భారత శక్తి ): జిల్లాలో కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశించారు. అదే సమయంలో కరోనా నివారణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబును ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడపలో ఎనిమిది కరోనా కేసులు నమోదు కావడమే కాకుండా ఇద్దరు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణమే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. స్థానికుల్లో కరోనా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రుల వద్ద మాస్క్ లు వాడకం తప్పనిసరి చేయాలన్నారు. జ్వరం, దగ్గు, ఇతర కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. కలెక్టర్ శ్రీధర్, డీఎంహెచ్ వో రవిబాబు మాట్లాడుతూ, ఎనిమిది కరోనా కేసులు మినహా కొత్తగా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రస్తుత కరోనా వెరియంట్ వ్యాప్తిపై శాంపిల్లను పుణే ల్యాబ్ కు పంపామన్నారు. ప్రస్తుతం నమోదైన కరోనా వేగవంతంగా వ్యాప్తి చెందుతుందా నెమ్మదిగా సోకుతుందా..? అనేది ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్టులో వెల్లడవుతుందన్నారు. ఇప్పటికే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని, బ్లీచింగ్ వెదజల్లామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కరోనా నమోదైన కుటుంబాల్లో సభ్యులకు కూడా తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ నమోదయితే వారిని కూడా ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. నెగిటివ్ వస్తే కొద్ది రోజుల పాటు వారి ఇళ్లల్లోనే ఐసోలేషన్ లో ఉంచాలని తెలిపారు. మరో మరణం సంభవించకుండా, ప్రస్తుతం ఐసోలేషన్ వార్డులో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మేరకు కోవిడ్-19 టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబుకు మంత్రి సవిత ఫోన్లో స్పష్టంచేశారు.

**- వియత్నాం బాధిత కటుంబానికి అండగా ఉంటాం**

వియత్నాం సందర్శనకు వెళ్లిన కడప వాసి, ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో ముడియం శ్రీధర్ సహా 15 మంది మృత్యువాతపడడం బాధాకరమన్నారు. సంతోషంగా ముగియాల్సిన విదేశీ టూర్ విషాదంగా ముగియడంపై ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. శ్రీధర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే విదేశాంగ అధికారులతో, ఢిల్లీ భవన్ అధికారులతో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారని తెలిపారు. ఏపీకి చెందిన టూరిస్ట్ లతో పాటు శ్రీధర్ మృతదేహాన్ని కూడా స్వస్థలానికి రప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు వియత్నాం, ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతో మాట్లాడుతున్నామని మంత్రి సవిత తెలిపారు.

# ఇమామ్‌నగర్‌లో భక్తిశ్రద్ధలతో ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.. జిన్నారం జి.వెంకటేశం గౌడ్**

**ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం**

**కౌన్సిలర్ పావని పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం**



జిన్నారం మున్సిపల్, జూలై 11, (భారత శక్తి న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం పురపాలక పరిధిలోని ఇమామ్‌నగర్ గ్రామంలో శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిన్నారం జి. వెంకటేశం గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్ గౌడ్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ పావని పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం జి.వెంకటేశం గౌడ్, మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక ఐక్యత పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, బీజేపీ మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, నాయకులు మహేష్ యాదవ్, పూజారిరాజు, సురభి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, హుస్సేన్, మహేష్ యాదవ్, కత్తుల రమేష్, ఖదీర్, ఆదిరామకృష్ణ, శాంత వర్మ రెడ్డి, కృష్ణ గౌడ్, నరేందర్, నాగరాజు యాదవ్, రాములు, మంద రమేష్, విష్ణు, రాకేష్, సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భీమ్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, శ్రీకాంత్, నవీన్, శ్రీశైలం, భాస్కర్, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



జగిత్యాల, జూలై 11 (భారత శక్తి ప్రతినిధి): ధర్మపురి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ధర్మపురి మండల అధ్యక్షుడు, కమలాపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఒరగంటి చంద్రశేఖర్, పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సంక్షేమం, జాతీయ అభివృద్ధి కోసం మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, తిమ్మాపూర్ సర్పంచ్ పుష్పలత వైకుంఠం, జిల్లా నాయకులు మంచి రాజేష్, గడ్డం శంకర్, మైధం మల్లేష్, వార్డు సభ్యులు రంగు శ్రీధర్, సంధవేని సతీష్, గంగాధరి మైపాల్, కామెర ప్రభాకర్, ఓగేటి అంజన్న, పోతురాజుల తిరుపతి, ఉయ్యాల వెంకటేష్, పూదరి పవన్, కాంద్రపు రమేష్, కోల గంగాధర్, సాయికుమార్, ఉయ్యాల శివకృష్ణ, కుమ్మరి వినయ్, కాసారపు అజయ్, మల్లారెడ్డి, బొమ్మకంటి పోచమల్లు, రాకేష్, మామిడిపల్లి రంజిత్, సిరుప సంతోష్, మొగిలి మల్లేష్, వడ్లకుంట సాయి, మేడి సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సోలాక్‌పల్లి హిమాంనగర్‌లో ముత్యాల పోచమ్మ

# అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిన్నారం మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి**

**వివేకానంద ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కరుణసాగర్ రెడ్డి**



జిన్నారం, జూలై 11 (భారత శక్తి న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజక వర్గంలోని జిన్నారం మున్సిపల్ పరిధి సోలాక్‌పల్లి హిమాంనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి, జిన్నారం స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణ సాగర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సందర్భంగా జిన్నారం గ్రామ నాలుగో వార్డ్ కౌన్సిలర్ స్వప్న మాట్లాడుతూఎముత్యాల పోచమ్మ అమ్మవారి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
అదేవిధంగా జిన్నారం వివేకానంద ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కరుణసాగర్ రెడ్డి, నర్సాపూర్ గ్రామవాసి డా. కుండి శ్రీనివాస్, కూడా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సామరస్యం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు, పూర్ణకుంభాలతో స్వాగతం పలకగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## BARC శాస్త్రవేత్తగా ఎంపికైన బాహుపేట వాసి

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో సన్మానం**



భారత శక్తి, జూలై 11 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి చెందిన పులబోయిన రవి, రమ దంపతుల కుమారుడు పులబోయిన సాయి ప్రసాద్ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన భాభా అణు పరిశోధన కేంద్రంలో (BARC – బాబా ఆటోమెక్ రీసెర్చ్ సెంటర్ ) శాస్త్రవేత్తగా ఎంపిక కావడం పట్ల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కఠినమైన ఎంపిక ప్రక్రియలో కేవలం 48 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాయి ప్రసాద్ స్థానం దక్కించుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. సాధారణ రైతు కూలీ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి యువతకు ఆదర్శంగా నిలిచిన సాయి ప్రసాద్ విజయాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య సాయి ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో దేశ శాస్త్రసాంకేతిక రంగంలో మరిన్ని విజయాలు సాధించి మన ప్రాంతానికి తెలంగాణకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కష్టం, తన పట్టుదల, నిరంతర శ్రమతో అత్యంత ప్రతిష్టాత్మకమైన BARCలో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుకల చైతన్య మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు, 11 వ వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, యాదగిరిగుట్ట పిఏసిఎస్ చైర్మన్ చీర శ్రీశైలం, మండల నాయకులు కానుగు బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రేగొండ మండలంలో రూ.3.50 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం

**– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**



రేగొండ. జూలై 11 (భారత శక్తి): భూపాలపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి రేగొండ, గోరి కొత్తపల్లి మండలంలో పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రేగొండ మండలంలోని రూ. 2.50 కోట్ల రూపాయలతో,రూపిరెడ్డిపల్లి, పోచంపల్లి, మడతపల్లి, పొనగండ్ల, గుడేపల్లి, పెద్దశీపల్లి, గడిపల్లి, రేగొండ, రావులపల్లి, జూబ్లీ నగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే దమ్మన్నపేట గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడను ప్రారంభించారు.

అనంతరం గోరి కొత్తపల్లి మండలంలోని రూ రూ.1 కోటి రూపాయలతో సుల్తాన్పూర్, గోరుకొత్తపల్లి, ( నిజాంపల్లి, బాలయ్యపల్లి, విజయపల్లి, దామరంచపల్లి, గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనుల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సుమారు రూ.3.50 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,

గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మెరుగైన రోడ్డు కనెక్టివిటీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తాహసిల్దార్లు శ్వేత, హేమ, కోటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, పి ఎ సి ఎస్ చైర్మన్ విజన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసయ్య, కాంగ్రెస్ నాయకులు ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, రవీందర్రావు, రవీందర్ రెడ్డి, సాంబయ్య, సుధాకర్, శంకరయ్య, కిరణ్ పటేల్, వావిలాల రమేష్, సంతోష్, సర్పంచులు రవీందర్, రాజేశ్వరరావు, రవి, మౌనిక అంజి, సునీత రవీందర్, అరుణ రజనీకాంత్, గడ్డే రఘు, రాజయ్య, నిమ్మల శంకర్, జిల్లెల్ల సామిల్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారిగా నిర్మల్ జిల్లాను సందర్శించిన బాసర జోన్ -2 డీఐజీ ఆర్. భాస్కరన్

**– జిల్లా పోలీసు అధికారులతో తొలి పరిచయ, సమీక్షా సమావేశం**

**– నాణ్యమైన దర్యాప్తు, సమాచార వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 11 (భారత శక్తి ): బాసర జోన్-2 డీఐజీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆర్. భాస్కరన్, తొలిసారిగా నిర్మల్ జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో తొలి పరిచయ, సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా




జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల., డీఐజీ గారికి పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో జిల్లా శాంతిభద్రతలు, నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్




నిర్వహణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, పోలీసు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో నాణ్యమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసులో శాస్త్రీయ దర్యాప్తు, కేస్ అనాలిసిస్‌కు ప్రాధాన్యతనిస్తూ వేగవంతమైన విచారణ చేపట్టాలని, చట్టాల అమలులో కట్టుదిట్టంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని ఆదేశించారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలను డీఐజీకి వివరించారు. ముఖ్యంగా 'పోలీస్ అక్క', 'నారీ శక్తి', 'శివంగి టీమ్', 'గంజా గస్తీ' వంటి కార్యక్రమాలు, మహిళలు, చిన్నారుల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అలాగే 'పోలీస్ అక్క' కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు లభించడం నిర్మల్ జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రైతుల మేలు మా లక్ష్యం.

**ధర్మపురి నియోజకవర్గంలో రూ.87.21 కోట్ల రైతు భరోసా విడుదల**



జగిత్యాల, జూలై 11 (భారత శక్తి ప్రతినిధి): రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మపురి నియోజకవర్గంలోని 90,761 మంది రైతుల ఖాతాల్లో రూ.87.21 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలిపారు. జగిత్యాల జిల్లాలో 2,29,213 మంది రైతులకు రూ.243.40 కోట్లు, రాష్ట్రవ్యాప్తంగా 70,40,286 మంది రైతులకు రూ.875.96 కోట్ల రైతు భరోసా విడుదల చేసినట్లు వెల్లడించారు. గత బీఆర్ఎస్ పాలనలో ధర్మపురి అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాగునీటి సమస్యను పరిష్కరించి డిగ్రీ కళాశాల మంజూరు చేయడంతో పాటు రూ.10 కోట్ల సీఎస్ఆర్ నిధులతో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. గోదావరిలో మురుగునీరు కలవకుండా సీవరేజ్ శుద్ధి కేంద్రం, 149 గ్రామాల్లో అంగన్‌వాడీ, వీవో భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించి ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముడియం శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డీవో..!



కడప, జూలై 11(భారత శక్తి ): వియత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో కడపకు చెందిన ముడియం శ్రీధర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు కడప ఆర్డీవో మురళి.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ ఘటన పట్ల జిల్లా యంత్రాంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోందని ఆర్డీవో తెలిపారు. శ్రీధర్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సమీక్షిస్తున్నామని, మృతుడు శ్రీధర్ వాణిజ్య భాగస్వామ్య కంపెనీ యాజమాన్య ప్రతినిధితో కూడా మాట్లాడి సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి, న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీ అభివృద్ధికి చర్యలు

**– మొద్దు లచ్చి రెడ్డి హామీ**




బి.యన్.రెడ్డి నగర్: జూలై 11 భారత శక్తి, శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీ నూతన కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని కలిశారు. కాలనీ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై చర్చించి, తక్షణమే స్పందించాలని కోరారు.

**– దశలవారీగా పరిష్కారం**

కాలనీవాసుల విన్నపానికి స్పందించిన మొద్దు లచ్చి రెడ్డి, కాలనీలో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎటువంటి జాప్యం జరగకుండా, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**– కార్యక్రమంలో పాల్గొన్న వారు**

ఈ సమావేశంలో కాలనీ నూతన అధ్యక్షుడు సిద్ధా రెడ్డి, మాజీ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి రెడ్డి, జాయింట్ సెక్రటరీ మధు, భారతి, కార్యవర్గ సభ్యులు కృష్ణ, రామ్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ కథనంలో కాలనీ అభివృద్ధికి సంబంధించి ఏయే సమస్యలకు మీరు మొదటి ప్రాధాన్యత ఇద్దామని అనుకుంటున్నారు

## జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రవ్యాప్తంగా కడప జిల్లా 94972 కేసుల పరిష్కారంతో మొదటి స్థానం




కడప, జూలై 11(భారత శక్తి ): జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రవ్యాప్తంగా కడప జిల్లా 94972 కేసులు పరిష్కరించబడి మొదటి స్థానంలో ఉంది ఇంకా కొనసాగుతున్నది." జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 11-07-2026 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 29 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 8, ప్రొద్దుటూరు నందు 5, రాజంపేట నందు 3, రాయచోటి నందు 3, బద్వేల్నందు 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు మరియు రైల్వే కోడూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది.జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గానున్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, వైద్య అధికారులకు, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, పత్రికా సిబ్బందికి, రవాణాశాఖ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కులకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అందరికీ గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వియత్నాంలో బోటు ప్రమాదం..

**– కడప టూరిస్ట్ మృతి**

కడప,(**భారత శక్తి**) బందర్‌కు చెందిన పలువురు లావా మొబైల్ డిస్ట్రిబ్యూటర్లు కంపెనీ తరఫున వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీప పర్యటనకు వెళ్లారు.

అక్కడ జరిగిన బోటు ప్రమాదంలో పలువురు మృతి చెందగా.. అందులో కడపకు చెందిన నక్షత్ర మొబైల్స్ దుకాణ యజమాని, డిస్ట్రిబ్యూటర్ మొడియం శ్రీధర్ మృతి చెందారు. ఈ ఘటనపై ఇప్పటికే కుటుంబసభ్యులకు మొబైల్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ సమాచారం ఇచ్చింది. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## ఫేక్ డిగ్రీలు.. 3 వేల మంది టీచర్ల తొలగింపు

(**భారత శక్తి**) బీహార్ లో నకిలీ సర్టిఫికేట్లు, ఫోర్జరీ సంతకాలతో అక్రమంగా ఉద్యోగాలు పొందిన దాదాపు 3 వేల మంది ఉపాధ్యాయులను విధుల్లోంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. 2006 నుంచి 2015 మధ్య కాలంలో జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై విజిలెన్స్ బ్యూరో సుదీర్ఘ దర్యాప్తు చేపట్టింది. విజిలెన్స్ అధికారులు సమర్పించిన సమగ్ర నివేదిక ఆధారంగానే ప్రభుత్వం ఈ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. కేవలం ఉద్యోగాల నుంచి తొలగించడమే కాకుండా, సదరు ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభించింది. ఇప్పటికే ఈ స్కామ్తో సంబంధం ఉన్న పలువురిపై ఎఫ్ఐఆర్ (ఈఎఫ్ఐ) నమోదు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.తప్పు చేసిన వారెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు.మరోవైపు, అక్రమ మార్గాల్లో ఉద్యోగాలు సంపాదించి, ఇన్నేళ్లుగా ప్రభుత్వ ఖజానా నుంచి వారు పొందిన జీతాలు, గౌరవ వేతనాలను వదిలేయకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ఇంతకాలం వారు తీసుకున్న వేతన సొమ్ము మొత్తాన్ని వడ్డీతో సహా రికవరీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయం విద్యాశాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది.

## యాటపాక నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశపరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

**రంపచోడవరం (భారత శక్తి)** పోలవరం జిల్లాలోని యాటపాక నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశపరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన విద్యార్థులను పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు.శనివారం పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో యాటపాక లో జవహర్ నవోదయ విద్యాలయంలో ఆన్లైన్ ద్వారా ఆరో తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఫీజులు లేకుండా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, నివాస దృవపత్రం, ఫోటోలు, విద్యార్థి సంతకం, తల్లిదండ్రుల సంతకాలు అదేవిధంగా వికలాంగులైనచో వికలాంగ ధ్రువపత్రాలు సమర్పించాలని ఆయన అన్నారు.ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల జూలై 31 వ తారీకు లోపు దరఖాస్తులు సమర్పించుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ సంవత్సరం నవంబర్ 28 తారీకు శనివారం ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన అన్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉండాలని ఆయన అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అభ్యర్థులకు యన్ వి యస్ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ ద్వారా సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు తేదీలోపు దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాల కోసం సమీప పాఠశాలలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఇంచార్జ్ బి. వి. శ్రీనివాస రావు, మండల విద్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని ఆయన అన్నారు.

# ఉండవల్లిలో ఉద్రిక్తత..

**– సీడ్ యాక్సిస్ రోడ్డుకు భూస్వాధీనంపై ఉద్రిక్త పరిస్థితి**

**గుంటూరు(భారత శక్తి)** తాడేపల్లి మండలం ఉండవల్లిలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీడ్ యాక్సిస్ రోడ్డుకు అవసరమైన భూములను సీఆర్డీఏ అధికారులు స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టగా, భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా పొలాల్లోని పంటను ధ్వంసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రైతులను పోలీసులు అక్కడి నుంచి బలవంతంగా తరలించడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. రైతులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధికారులు భూస్వాధీన ప్రక్రియ కొనసాగించగా, రైతులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బోనాల జాతరకు భారీ బందోబస్తు

**సికింద్రాబాద్ (భారత శక్తి)** లష్కర్ లో జరిగే ఉజ్జయిని మహంకాళి జాతర కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆగస్టు 2,3 తేదీలలో జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు, రంగం కార్యక్రమం సజావుగా సాగేందుకు ఇప్పటినుండే అన్ని ఏర్పాట్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బోనాలతో వచ్చే మహిళల కోసం ప్రత్యేకంగా రెండు క్యూ లైన్లతో పాటు మొత్తం నాలుగు క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల కోసం వచ్చే భక్తులకు, మహిళలకు,వయోవృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు వారికి కావలసిన మౌలిక వసతుల కల్పన చేయనున్నట్లు వెల్లడించారు. శాంతి భద్రతల దృష్ట్యా ఆలయ పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను పటిష్ట పరుస్తామని అన్నారు. జాతర సమయానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తవుతాయని, ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## లేబర్ క్యాంపులో గంజాయి విక్రయాలు

**– పోలీసుల అదుపులో ఐదుగురు పెడ్లర్లు**



**సంగారెడ్డి(భారత శక్తి)** కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మై హోమ్ సయుక్ నిర్మాణ సంస్థ లేబర్ క్యాంపు లో కార్మికులకు గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు పెడ్లర్లను పోలీసులు అరెస్ట్ చేసారు. బీహార్ రాష్ట్రం నుండి గంజాయిని తీసుకవచ్చి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగ 5.5 కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన నిందితుల్లో ప్రధాన నిందితుడు అస్రదుల్లా పరారులో ఉండగా మిగతా నలుగురు ఎండి కైఫ్, ఎండి సైఫ్, ఎండి తుఫెల్, ఎండి ఖలీమ్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

### బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న

## బీఆర్ఎస్ నేతలు అరెస్టు

**రంగారెడ్డి(భారత శక్తి)** షాబాద్ మండలం ద్రైవాలగూడలో పోక్సో నిందితుడి చేతిలో హత్యకి గురైన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిలను చేవెళ్ల వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్నం నరేందర్ రెడ్డిని శంకర్ పల్లి వద్ద అదుపులోకి తీసుకొని పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసారు.

### జిల్లా పెయింటర్ అసోసియేషన్

## నూతన కార్యవర్గం ఎన్నిక



**పెద్దపల్లి (భారత శక్తి):** పెద్దపల్లి జిల్లా పెయింటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలో నియామకం చేసుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షులుగా నాంసాని నర్సయ్య, ఉ పాధ్యక్షులుగా దావల్ల రవి,అరికోల్ల వెంకటేష్, బండారి శ్రీనివాస్, సెక్రటరీగా మినుముల సది, క్యాషియర్లు గా చంద్రగిరి సుమన్, పల్లె విజయ్, సలహాదారులుగా మెంగని నాగరాజు, తాడం ప్రసాద్, గడ్డం శంకర్, గరిగంటి రాజేందర్, మహ్మద్ తాజ్, ఆర్గనైజర్లుగా శనిగరం నాగరాజు, గడ్డం లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు నాంసాని నర్సయ్య మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత పెయింటర్లం దరూ ఏకతాటిపైకి రావడం గర్వకారణమని, భవన నిర్మాణ రంగ కార్మికులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తమ వృత్తికి, ఇంటి యజమా నులకు తగిన గౌరవాన్ని ఇస్తూనే, సభ్యుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నా రు. అనంతరం ముఖ్యఅతిథి గా హాజరైన మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి రవి నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ ఐక్యత భవిష్యత్తులో పెయింటర్ల హక్కుల సాధనకు,అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**– బొమ్మరవేణి తిరుమల తిరుపతి**

**రామడుగు:(భారత శక్తి)** రామడుగు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులు జిట్టవేణి అంజయ్య శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారుపాకల నరేష్ మామిడి నర్సయ్య బోయిని బాలయ్య పెసరి ఎల్లయ్య జిట్టవేణి రమేష్ జిట్టవేణి రాజు జిట్టవేణి రాకేష్ తదితరులు ఉన్నారు.



# ఢిల్లీ వేదికగా జర్నలిస్టుల సమరశంఖం

## – 27న పార్లమెంట్ ముట్టడి.

**-పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు.**

**-రైల్వే రాయితీ పునరుద్ధరణ, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు సహా పలు డిమాండ్ల కోసం 'ఛలో పార్లమెంట్'**

హైదరాబాద్, జూలై 11: భారత శక్తి, కేంద్ర ప్రభుత్వం మొండివైఖరిని వీడి, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) గళమెత్తింది. ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ప్రకటించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం దేశ రాజధానిలో భారీ నిరసన ప్రదర్శనకు సిద్ధమవుతున్నట్లు వారు శనివారం విలేకరులకు వెల్లడించారు.

**- ప్రధాన డిమాండ్లు ఇవే:**

**రైల్వే రాయితీ పునరుద్ధరణ:**

కోవిడ్ సాకుతో నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీని (50 శాతం) వెంటనే పునరుద్ధరించాలి. గత పదిహేనేళ్లుగా కొనసాగిన ఈ సదుపాయం రద్దు కావడంతో క్షేత్రస్థాయి జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**- నేషనల్ మీడియా కమిషన్:** కాలం చెల్లిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో, మారుతున్న మీడియా స్వరూపానికి అనుగుణంగా 'నేషనల్ మీడియా కమిషన్'ను ఏర్పాటు చేయాలి.

**- జర్నలిస్టుల రక్షణ చట్టం:** దేశవ్యాప్తంగా విలేకరులపై పెరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులను అడ్డుకోవడానికి పార్లమెంటులో ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలి.

**- జాతీయ పెన్షన్ పథకం:** వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టుల భద్రత కోసం దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉండే 'జాతీయ పెన్షన్ పథకాన్ని' అమలు చేయాలి.

**- డిజిటల్ మీడియా గుర్తింపు:** ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియాకు పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించి, గుర్తింపును క్రమబద్ధీకరించాలి.

**- ఢిల్లీకి తరలిరావాలి: టీడబ్ల్యూజేఎఫ్**

ఈ ధర్నా కార్యక్రమం అనంతరం, కేంద్ర మంత్రులను మరియు పార్లమెంట్ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను సమర్పించనున్నట్లు నేతలు తెలిపారు. ఈ నిరసనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, ఫెడరేషన్ ప్రతినిధులతో పాటు ఐఎఫ్ డబ్ల్యూజే (IFWJ) నాయకులు సైతం పాల్గొననున్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న జరగబోయే 'ఛలో పార్లమెంట్'ను విజయవంతం చేయాలని వారు రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

## కేవైసీపై అవగాహన అవసరం

**(భారత శక్తి)** ప్రస్తుతం అన్ని రకాల ప్రభుత్వ ప్రైవేటు సంస్థల సేవలను నిరంతరాయంగా కొనసాగించుకోవాలంటే కేవైసీ తప్పనిసరి అని కే పి ఇంటర్ లింక్ సంస్థ గ్లోబల్ లీడర్ పూర్ణిమ అన్నారు. ఎర్రగడ్డ లోని సంస్థ కార్యాలయంలో క్రిప్టో మైనింగ్ వల్ల కలిగే ప్రయోజనాలు, కేవైసీ సంబంధిత సమస్యలు అనే అంశంపై అవగాహన నిర్వహించారు. ఉచితంగా కేవైసీలు నిర్వహించి లబ్ధిదారులు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే అంశాలను తెలియజేశారు. ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ప్రతి దశలో అవకాశాలు వెల్లువలా వస్తాయని వాటిపై అవగాహన పెంచుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. భవిష్యత్తు మొత్తం ఏఐ, డిజిటల్ కరెన్సీ దేనని ఆయా రంగాలపై అవగాహన పెంపొందించుకున్న వారు ఉజ్వలంగా రాణిస్తారని అన్నారు. సంస్థ కోర్ అంబాసిడర్ కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

## మాలల హక్కులే నాకు ముఖ్యం

**– మంత్రి వివేక్**

**హైదరాబాద్(భారత శక్తి)** తనకు పదవుల కంటే , మాలలు హక్కులే ముఖ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. రోస్టర్ పాయింట్స్ సవరించాలని డిమాండ్ చేస్తూ ఖైరతాబాద్లోని చింతల బస్తీలో ది నేషనల్ అంబేద్కర్ సేన అధ్యక్షుడు మన్నే శ్రీధర్ చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు మంత్రి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాలలు ఐక్యంగా ఉద్యమించినప్పుడే హక్కులు దక్కుతాయన్నారు. ఎస్సి వర్గీకరణ కారణంగా మాలలు అన్యాయానికి గురవుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

రోస్టర్ పోయింట్లు సవరించి , మాలలకు దక్కాల్సిన ఐదు శాతం రిజర్వేషన్లు సాధించేందుకు తాను ముందుంటానని స్పష్టం చేశారు. ఎస్సీ గ్రూప్-3లోని మాలలతో పాటు 25 ఉపకులాలకు మొదటి రోస్టర్ పాయింట్ను ప్రస్తుతం ఉన్న 22వ స్థానం నుంచి 16వ స్థానానికి మార్చాలని నిరసనకారులు ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 18 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెంచే అదనపు 3 శాతం రిజర్వేషన్లను మాల ఉపకులాలకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నేషనల్ అంబేద్కర్ సేన నాయకులు హెచ్చరించారు.

### ఇబ్రహీంపట్నంలో ఆడ దొంగలు,

## రాత్రి వేళల్లో చోరీ

**– ఎన్టీఆర్ జిల్లా**

**(భారత శక్తి)** పశ్చిమ ఇబ్రహీంపట్నం లోని టైర్ల షాపులో రాత్రి వేళ ట్యూబ్ లను లేడీ కిలాడీలు దొంగతనం చేసారు. సుమారు 20వేలు విలువ చేసే ట్యూబ్ లు పోయాయని గుర్తించిన షాపు యజమాని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సీసీ కెమేరా ఫుటేజీలో లేడీ కిలాడీల దొంగతనం బయటపడింది. పోలీసులు ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల బృందం భేటి

**అమరావతి(భారత శక్తి)** ఎపి సచివాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి నేతృత్వంలోని మంత్రుల బృందం సమావేశమైంది. ఈసమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చర్చిస్తున్నారు. ఈసమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘం నేతలు బొప్పరాజు వెంకటేశ్వర్లు సహా ఇతర నేతలతో మంత్రులు ప్రాథమికంగా చర్చిస్తున్నారు.

## తిరుపతిలో 'మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ

**తిరుపతి(భారత శక్తి)** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి తిరుపతి రేణిగుంట సమీపంలో పాత 'శ్రీ కాలేజీ' స్థలంలో ఏర్పాటు చేయనున్న "మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ"కి కేంద్రం అనుమతి పత్రం ఇచ్చింది. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన.. ఒక తెలంగాణ బిడ్డగా ఏపీలో వర్సిటీ పెట్టడం గర్వంగా ఉందన్నారు.

### ఎమ్మెల్యే కాలే యాదయ్యను

## తరిమికొట్టిన స్థానికులు

**(భారత శక్తి)** షాబాద్ ఆరు హత్యల ఘటన నేపథ్యంలో మృతుల కుటుంబ సభ్యులు.. స్థానికులు అందోలనకు దిగారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని.. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాధితులు దర్నా చేపట్టారు.

ధర్నా స్థలికి వెళ్ళిన ఎమ్మెల్యే కాలే యాదయ్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎందుకొచ్చవంటూ నిలదీసే ప్రయత్నం చేసారు. మూకుమ్మడిగా ఎమ్మెల్యే మీదకు దూసుకు వచ్చారు. ఎమ్మెల్యేని అక్కడినుండి తరిమేసిన పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యేకు రక్షణగా నిలిచిన పోలీసులు ఆయనను సురక్షితంగా బయటకు పంపించారు

## తిరుమల కొండకు పోటెత్తిన వాహనాలు

**తిరుమల(భారత శక్తి)** తిరుమల కొండకు శనివారం వాహనాలు పోటెత్తాయి. ఆదివారం తో మంచి రోజులు ముగుస్తున్నాయి.

మూడాలు ముంచుకొస్తున్నాయని భక్తులు తిరుమలకు బారులు తీరారు. పైన పార్కింగ్ ఇబ్బందులు తెలిసినప్పటికీ అలిపిరి వద్ద వాహనాలను అనుమతించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు ఈ స్థాయిలో పైకి వెళ్తుంటే.. ఇంక దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్య ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చని..సోమవారం వరకు తిరుమల ప్రయాణం వాయిదా వేసుకోవడం మంచిదని అధికారులు అంటున్నారు.

### రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం

## పోక్సో కేసులకు అడ్డాగా మారింది

**హైదరాబాద్(భారత శక్తి)** పోక్సో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకింత ప్రేమ ని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రాఉం పోక్సో కేసులకు అడ్డాగా మారిందని అయన ఆరోపించారు.బండి భగీరథ్ ను 9 రోజులు అరెస్ట్ చేయలేదు. రాజ్ కుమార్ ను 55 రోజులు అరెస్ట్ చేయలేదు. ఫ్యూచర్ సిటీలో అమ్మాయిలకు రక్షణ లేదు. రియల్ ఎస్టేట్ దందా చేసే రేవంత్ బంధువులకే రక్షణ కల్పిస్తున్నారు. ఆరుగురి అమాయకుల హత్య ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.రేవంత్ రెడ్డి పాలనలో అమ్మాయిలకు రక్షణ లేదు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం పోక్సో కేసులకు అడ్డాగా మారింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 గంటల రివ్యూ చేసిన తర్వాత కూడా, పోక్సో నిందితులకు బెయిల్ లభిస్తుంది. నిందితుడిపై కేసు పెట్టిన తర్వాత 50 రోజుల వరకు అరెస్ట్ చేయలేదు. నిందితుడు ఆంటిసిపేటరీ బెయిల్ తీసుకుంటుంటే పోలీసులు ఏం చేశారు? నిందితుడు ఆరుగురు చంపిన తర్వాత కూడా పోలీసులు ఇంకా అరెస్ట్ చేయలేదు. నిందితుడు ఇంకా పరారీలో ఉన్నాడు. పోలీసులు సరైన సమయంలో స్పందించి, నిందితున్ని అరెస్ట్ చేసి జైలుకు పంపితే ఇంతటి దారుణం జరిగేది కాదు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోనే ఈ దారుణం జరిగింది. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో అమ్మాయిలకు రక్షణ లేదు. ఇటీవల బండి సంజయ్ కొడుకు బండి భగీరథ్ ను కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 9 రోజుల వరకు అరెస్ట్ చేయకుండా కాపాడింది. అలాగే రాజ్ కుమార్ అనే నిందితున్ని 55 రోజులుగా అరెస్ట్ చేయకుండా కాపాడారు. ఇపుడు ఆ నిందితుడే ఆరుగురిని చంపి పరారీలో ఉన్నాడు. నిందితుడు యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకుంటే పోలీసులు ఏం చేశారు. బాధిత కుటుంబం ప్రాణ భయం ఉందని చెప్పిన తర్వాత కూడా పోలీసులు పట్టించుకోలేదు. బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళితే అరెస్ట్ చేశారు. షాబాద్ పోలీస్ స్టేషన్ ముందు వేలాది మంది ధర్నా చేస్తుంటే..రేవంత్ రెడ్డి ఖమ్మం పిక్నిక్ టూర్ లో బిజీగా ఉన్నారు. ఇప్పటివరకు మరణించిన వారికి పోస్ట్ మార్టం చేసే దిక్కు లేదు. అరెస్ట్ చేసిన సబితా ఇంద్రా రెడ్డి,సత్యవతి రాథోడ్ ని వెంటనే వదిలేయాలని అన్నారు.

### కోర్టు కేసుల సత్వర విచారణకు

## సమన్వయంతో పనిచేయాలి

**- కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశం**

**- బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి**

**- జిల్లా ఎస్పీ డి.జానకి,**



మహబూబ్‌నగర్**(భారత శక్తి)** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, రు పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ అధికారులు మరియు కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కోర్టు విచారణలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాక్షులు సకాలంలో కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో, హత్య, దోపిడీ తదితర కేసుల విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులు, దర్యాప్తు అధికారులు మరియు ప్రభుత్వ అభియోగ న్యాయవాదుల మధ్య సమన్వయం మరింత మెరుగుపరచి, కేసులలో నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు సమన్లు, వారెంట్లు, ప్రొక్లమేషన్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.కేసుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీసూచించారు. ఈ సమీక్ష సమావేశం నందు ఆఅఖీః ఆూఖ రమణా రెడ్డి, ఆఅఖీః ఇన్స్పెక్టర్ నర్సింలు, ఎ సెల్ ూఎ రవి, కోర్టు లైజన్ అధికారులు మరియు కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నా

## ముఖ్యమంత్రికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాం

**– మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**కొత్తగూడెం(భారత శక్తి)** అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా చింతకాని పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులను దూషించడం సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. హామీలు అమలు చేయడం చేతగాని ముఖ్యమంత్రి, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని, నేటి కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో దివాలా తీసి అప్పులపాలు అయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతనైతే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టులపై కనీసం అవగాహన లేని ముఖ్యమంత్రిని ప్రజలు అసహ్యించుకుంటున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో పది స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలపై అవాకులు చవాకులు పేలితే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, అనుదీప్, రాజు గౌడ్, రవిచంద్ర, లావుడియా సత్యనారాయణ, కొట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భారత శక్తి

ఆదివారం, జూలై 12, 2026

# ఏపీలో మరో కూటమి

**విజయవాడ (భారత శక్తి):** ఏపీలో మరో కూటమి అవతరించనుందా? వచ్చే ఎన్నికల నాటికి ప్రస్తుతం ఉన్న కూటమికి పోటీగా ఇది మారనుందా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. 2024 ఎన్నికల సమయంలో కూటమి కట్టిన టీడీపీ, బీజేపీ, జనసేనలు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయి. పైగా వచ్చే ఎన్నికల్లోనూ అంతే బలంగా ముందుకు సాగాలని కూటమి నిర్ణయించుకుంది. దీంతో ప్రస్తుతం ఉన్న కూటమి యేతర పార్టీలు ఒంటరి పోరాటం కంటే కలిసి నడిస్తేనే బెటర్ అన్న ఆలోచనకు వచ్చినట్టు గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది కమ్యూనిస్టుల చొరవ ప్రత్యేకంగా కొత్త కూటమి కట్టే విషయంలో కమ్యూనిస్టులు చొరవ చూపిస్తున్నారు. రాష్ట్ర విభజన కు ముందు... కమ్యూనిస్టులకు కొన్ని నియోజకవర్గాల్లో ప్రాబల్యం ఉంది. అయితే.. విభజన తర్వాత.. తెలంగాణలో పట్టు నిలుపుకొన్నప్పటికీ.. ఏపీలో కోల్పోయారు. సీపీఐ, సీపీఎంలు ఇప్పటి వరకు జరిగిన 2014, 2019, 2024 ఎన్నికల్లో పోటీ చేయడమే తప్ప.. గెలిచిందే లేదు. 2019లో జనసేనతో పొత్తు పెట్టుకున్నా.. ఫలితం దక్క లేదు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు రెండేళ్ల ముందే కూటమి కట్టే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. కలిసొచ్చే పార్టీలను కమ్యూనిస్టులు రహస్యంగా కలుస్తున్నారని తెలుస్తోంది. ప్రధానంగా వైసీపీ నేతలను ఓ కీలక కమ్యూనిస్టు, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు కలిశారని.. పొత్తు పెట్టుకు ని ముందుకు వెళ్దామని ఆయన సూచించినట్టు వైసీపీ వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. జగన్‌కు సన్నిహితుడై న సదరు నేత సూచనలను వైసీపీ కూడా పరిగణనలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కూటమిని చీల్చే ప్రయత్నం చేసినా.. అది ఫలించలేదు. ఈ నేపథ్యంలో తాము కూడా ఓ కూటమిగా ముందుకు వెళ్లేందుకు జగన్ కూడా సుముఖంగానే ఉన్నారని వైసీపీ నాయకులు తరచుగా చెబుతున్నారు. "ఒంటరి ప్రయాణం మంచిదే. అయితే..కూటమిగా వెళ్తే మరింత తేలికగా.. విజయం దక్కించుకోవచ్చు" అని కృష్ణా జిల్లా కు చెందిన మాజీ మంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. ఇక, ఈ కూటమిలో కాంగ్రెస్ కూడా ఉంటుందన్న టాక్ వస్తోంది. అయితే.. కాంగ్రెస్ పార్టీ ఈ కూటమిలో ఉంటే వైసీపీ ఉండదని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇక, చిన్న చితకా పార్టీలు.. కూడా చేతులుకలిపి కొత్త కూటమి ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయన్నది రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్న చర్చ. మరి ఏం జరగుతుంది? ఈ కూటమి ఏర్పడుతుందా? లేదా? అనేది కొన్నాళ్లు వెయిట్ చేసి చూడాల్సిందే.

# సింగపూర్‌కు తిరుపతి మామిడి...

**తిరుపతి (భారత శక్తి):** ఆంధ్ర మామిడి పండ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో రకం ఫేమస్. నూజివీడు రసాలు, ఉలవపాడు మామిడికాయ, చిత్తూరు తోతాపురి, ఇక బంగినపల్లి గురించయితే అస్సలు చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచ వ్యాప్తంగా మన మామిడి పండ్లకి యమా గిరాకీ ఉంది. తాజాగా సింగపూర్‌కు మన మామిడి పండ్లను టన్నుల కొద్దీ ఎగుమతి మొదలైంది. సీఎం చంద్రబాబు నాయుడు నియోజకవర్గం నుంచే ఈ ఎగమతి మొదలవ్వడం విశేషం.చిత్తూరు జిల్లాలో తోతాపురి, బంగినపల్లి మామిడి కాయలు ఎక్కువ కాపు కాస్తాయి. కర్ణాటక పరిధిలోని చింతామణి ప్యాక్ హౌస్ నుంచి ఐదు టన్నుల మామిడి పండ్లతో ఉన్న కంటైనర్ చెన్నై ఓడరేవుకు బయల్దేరింది. భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, సీఐఎస్‌హెచ్ సహకారంతో బంగినపల్లి, తోతాపురి మామిడి పండ్లను నౌక ద్వారా సింగపూర్‌కు పంపుతున్నట్లు ఓసమ్ ఫుడ్స్ డైరెక్టర్ వ్యవసాయ పారిశ్రామికవేత్త కోటేశ్వరరావు తెలిపారు.కుప్పం నియోజకవర్గంలోని మండలాలతో పాటు పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట మండల రైతుల నుంచి సేకరించిన మామిడిని సింగపూర్‌కు పంపినట్లు వారు తెలిపారు. ఈ మామిడి పండ్లను మొత్తాన్ని ఓ కంటైనర్‌లో ఉంచి, షిప్‌లో సింగపూర్‌కు పంపుతున్నారు. మామిడి పండ్లు సింగపూర్‌కి చేరుకోవడానికి 12 రోజుల సమయం పడుతుంది. ఈ 12 రోజుల పాటు మామిడి పండ్లు చెడిపోకుండా ఉండేవిధంగా 12 డిగ్రీల సెల్సియస్‌తో వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు.రైతుల దగ్గర నుంచి మేలిమిజాతి మామిడి పండ్లను మంచి ధరకే కొనుగోలు చేసినట్లు వ్యాపారులు తెలిపారు. కిలో తోతాపురి రూ. 50, బంగినపల్లి కిలో రూ. 120 చొప్పున కొనుగోలు చేశారు. గత నెల 9న ఐదు టన్నుల బంగినపల్లి మామిడిని సింగపూర్‌కు పంపగా.. రవాణా, ఇతర ఖర్చులు పోనూ కిలోకు రూ. 40 మిగిలిందని తెలిపారు. ప్రస్తుతం కర్ణాటక పరిధిలోని ప్యాక్ హౌస్ నుంచి పంపించాల్సి వస్తుందని.. అదే ప్యాక్ హౌస్ కుప్పం ప్రాంతంలో ఉంటే చిత్తూరు జిల్లా నుంచి విదేశాలకు మంచి మామిడిపండ్లు పంపే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు.

# ప్రారంభానికి ముందే కుప్పకూలింది

**మీరట్ (భారత శక్తి)** ఉత్తర భారతంలో నాసిరకం పనుల కారణంగా రోడ్లు దెబ్బతింటున్న ఘటనలు ఇటీవల పెరిగిపోతున్నాయి. కొన్ని చోట్ల ప్రారంభానికి ముందే రోడ్లు కుంగిపోతున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్లను కలిపే మీరట్-కోట్ద్వార్ నేషనల్ హైవే నిర్మాణం పూర్తి కాకముందే, చిన్న వర్షానికే ఒక వైపు సేఫ్టీ వాల్ మొత్తం కూలిపోయింది. ఇలాంటి నాసిరకం పనులపై కాంట్రాక్టర్లు, అధికారులపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.

## కష్ణానదికి చేరని

# గోదావరి నీళ్లు

**పోలవరం (భారత శక్తి)** పోలవరం ప్రాజెక్టు దిగువన ఉన్న పట్టిసీమ మోటార్ల ద్వారా పంప్ చేసిన గోదావరి జలాలు శనివారం ఉదయానికి కృష్ణానదికి చేరుకున్నాయి. 20 మోటార్ల ద్వారా రోజుకు 7 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. ఇప్పటివరకు 1.33 టీఎంసీల జలాలను పోలవరం కుడికాలువకు మళ్లించారు. ప్రస్తుతం పోలవరం స్పిల్ వే నుంచి 1.07 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోంది.

# తెలంగాణలో మినీ సమ్మర్

**హైదరాబాద్ (భారత శక్తి):** తెలంగాణలో జూలై 15 వరకు రుతుపవనాలు బలహీనపడి బ్రేక్ మాన్సూన్ పరిస్థితులు ఏర్పడనున్నాయి. దీనివల్ల రాష్ట్రంలో భారీ వర్షాలు కురవ్వు.. పగటి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. ముఖ్యంగా జూలై 12-15 మధ్య తూర్పు తెలంగాణలో 37 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ వరకు హైదరాబాద్‌లో 35 డిగ్రీల సెల్సియస్ నుంచి 37 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం వల్ల తూర్పు, ఈశాన్య భారతం మినహా మిగిలిన ప్రాంతాల్లో వర్షపాత లోటు పెరుగుతోందన్నారు.

తెలంగాణలో ఈసారి విచిత్ర వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. ఫిబ్రవరి మొదటి వారం నుంచి ఎండలు దంచకొట్టగా.. జూలై నెల సగానికి వచ్చినా సరిపడా వర్షాలు లేవు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రుతుపవనాలు మరింత బలహీనపడనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. జూలై 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం లేదని చెప్పారు. దానికి తోడు తీవ్రమైన రుతుపవనాల విరామం పరిస్థితులు నెలకొనటంతో వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జూలై మాసంలో సాధారణంగా భారీ వర్షాలు కురవాల్సి ఉండగా.. ఈసారి వాతావరణం అందుకు భిన్నంగా మారి.. ఒక మినీ సమ్మర్‌ను తలపించేలా ఎండ తీవ్రత పెరగనుంది.ముఖ్యంగా జూలై 12 నుండి 15 మధ్య కాలంలో తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగనున్నాయి. తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి, ఉష్ణోగ్రతలు ఏకంగా 37 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్సుంది. అలాగే రాజధాని హైదరాబాద్ నగరంలో కూడా పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్ నుంచి 37 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగవచ్చు. తీవ్రమైన ఉక్కపోత, ఎండల కారణంగా స్థానికంగా అక్కడక్కడ వేడి ప్రభావంతో కురిసే తేలికపాటి వర్షాలు మినహా ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవచ్చని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతం దేశ వాతావరణాన్ని 'ఎల్-నినో' తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నప్పటికీ, తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో తీవ్ర వర్షపాత లోటును ఎదుర్కొంటున్నాయన్నారు. కొంకణ్, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లో మంచి వర్షాలు కురిసినప్పటికీ, విదర్భ, మరఠ్వాడ వంటి ప్రాంతాలు ఇంకా తీవ్ర వర్షపాత లోటులోనే ఉన్నాయని చెప్పారు. జూలై ద్వితీయార్థంలో ఇక్కడ పరిస్థితులు మరింత క్షీణించవచ్చని చెప్పారు. రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కేవలం రుతుపవనాల ప్రారంభంలో మాత్రమే వర్షాలు పడ్డాయని.. ఆ తర్వాత అక్కడ కూడా పెద్దగా వర్షాలు లేవని చెప్పారు. మాన్సూన్ ట్రఫ్ ఉత్తర దిశగా విస్తరించడం, అలాగే ఎల్‌నినో అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల కేవలం ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే మంచి వర్షాలు కురుస్తున్నాయన్నారు.ప్రస్తుతం భారతదేశం మొత్తం మీద సగటు వర్షపాతం సాధారణం కంటే మైనస్ 14 శాతం లోటుతో నడుస్తోందని చెప్పారు. రుతుపవనాలు బలహీనంగా ఉండటం వల్ల జూలై చివరి నాటికి ఈ లోటు 20 నుండి 25 శాతానికి పెరిగే ప్రమాదం ఉందన్నారు. జూలై రెండో భాగంలో కొన్ని అల్పపీడనాలు ఏర్పడినప్పటికీ.. తెలంగాణకు మాత్రం జూలై చివరి 10 రోజుల్లో మాత్రమే వర్షాలు కురిసే ఛాన్సుందన్నారు. ఒకవేళ ఆ సమయంలో కూడా వర్షాలు కురవకపోతే.. ఇక ఆగస్టు నెలపైనే ఆశలు పెట్టుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు.

# ఈటెల వ్యూహం ఏమిటీ



**కరీంనగర్ (భారత శక్తి)** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చనీయాంశమయ్యాయి. తనకు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమని, ఆ తర్వాతే పార్టీ అని, ఆ తర్వాతే వ్యక్తిగతమని ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీలో లోతైన చర్చకు కారణమయింది. ఈటల రాజేందర్ మావోయిస్టుల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నుంచి బీఆర్ఎస్ లో పనిచేశారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నప్పటికీ ఆయన తనదైన ముద్రను వేసుకున్నారు. బీసీ నేతగా ఉన్న ఈటల రాజేందర్ తొలి నుంచి వివాదాలకు దూరంగా ఉన్నారు. అయితే బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ తో పొసగకపోవడంతో పాటు ఆయన వైఖరిని వ్యతిరేకించడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.. దీంతో ఈటల రాజేందర్ ఈటల రాజేందర్ బీజేపీ లో చేరారు. హుజూరాబాద్ లో ఓటమి పాలయినా 2024 ఎన్నికల్లో ఈటల రాజేందర్ మల్కాజ్ గిరి నుంచి బీజేపీ తరుపున పోటీ చేసి ఎన్నికయ్యారు. అయితే సామాజికవర్గం కోటాలతోతనకు మంత్రి పదవి లభిస్తుందని ఆశించారు. కానీ రాకపోవడంతో పాటు తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన హుజూరాబాద్ కు మాత్రం ఆయనను దూరం చేయడంతో పాటు పార్టీలో సరైన ప్రాతినిధ్యం కల్పించకపోవడంతో కొంత ఈటల రాజేందర్ ఇబ్బందులు పడుతున్నారని గతంలోనూ ప్రచారం జరిగింది. అయితే తిరిగి బీఆర్ఎస్ లో చేరతారన్న ప్రచారాన్ని దు ఈటల రాజేందర్ కొట్టిపారేశారు. కానీ ఇటీవల ఒక వివాహ వేడుకలో మాజీ మంత్రి కేటీఆర్ ను కలవడం, ఆయన కుటుంబ సభ్యులతో కలసి మాట్లాడటంతో మరొకసారి ఈ ప్రచారం ఊపందుకుంది. కానీ ఈటల రాజేందర్ మాత్రం తాను బీజేపీలోనే కొనసాగుతానని చెబుతున్నారు. కానీ ఆయన ఉన్నట్లుండి తనకు తెలంగాణ ముఖ్యమని ఎందుకన్నారు? పార్టీ తర్వాతేనని అన్న మాటకు అర్థం ఏంటన్న దానిపై కూడా బీజేపీ రాష్ట్ర నేతలు ఆరా తీస్తున్నారు. ఈటల బీజేపీలో ఇమడలేకపోతున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. మొదట తనకు మంత్రిగా అవకాశం వస్తుందనుకున్నారు. ఆ తర్వాత బీజేపీ అధ్యక్ష పదవి దక్కుతుందన్న ప్రచారం జరిగినా, ఎప్పటికప్పుడు చెక్ పెడుతూ వచ్చారు తన వైరి వర్గం నేతలు. ఆ తర్వాత కొంత సైలెంట్ గా ఉన్నా, కాళేశ్వరం విషయంలో ఈటల రాజేందర్ దూకుడుగా మాట్లాడుతున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ వద్ద ఉన్న కన్నేపల్లి పంప్ హౌజ్ నుండి వాటర్ లిఫ్టింగ్ పై కొంతకాలంగా కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. బీజేపీ దాదాపు సైలెంట్ గా ఉన్నా, ఈటల మాత్రం వాయిస్ బీఆర్ఎస్ కు అనుకూలంగా పెంచుతూ వస్తున్నారు. అవినీతి వల్ల మేడిగడ్డ కుంగింది, వాటర్ లిఫ్టింగ్ సాధ్యం కాదని సీఎం రేవంత్, ప్రభుత్వం వాదిస్తుంటే? వాటర్ లిఫ్టింగ్ సాధ్యమేనని బీఆర్ఎస్ వాదిస్తుంది. బీఆర్ఎస్ వాదనను ఎంపీ ఈటల స్ట్రాంగ్ గా సపోర్ట్ చేస్తూ వస్తున్నారు.అవినీతి విషయంలో, అరెస్టుల విషయంలోకి నేను రాను. కానీ కన్నేపల్లి వద్ద ప్రభుత్వం రాజకీయంగా చూస్తూ వాటర్ లిఫ్ట్ చేయటం లేదన్నది ఈటల వాదన. తాను ఎవరో మాట్లాడిస్తే మాట్లాడే వాడిని కాదని, తెలంగాణ మట్టిబిడ్డను, ఉద్యమకారుడిని కాబట్టి అడుగుతున్నా. రైతుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానంటూ ఈటల మరోసారి స్పందించారు.

ఇటీవల మాజీ ఎంపీ వినోద్ కొడుకు పెళ్లిలో కేటీఆర్ దంపతులతో ఈటల ఉన్న వీడియోలు వైరల్ కావటం, ఇప్పుడు ఉద్యమకారుడిని అంటూ చెప్తూనే కాళేశ్వరం విషయంలో బీఆర్ఎస్ వాదనతో ఏకీభవించటం, బీజేపీలో ఉన్న గ్రూప్ రాజకీయాలను చూస్తుంటే? ఈటల మనసు మారుతోందా? అన్న అనుమానాలు బలపడుతున్నాయని, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- శాశ్వత మిత్రులు ఉండరన్న విషయం మర్చిపోరాదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

యాధృచ్ఛకంగా అన్న మాటలేనా? లేక ఇందులో ఏదైనా అంతరార్థం ఉందా? అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే ఆయన బీఆర్ఎస్ లో చేరనని చెప్పడంతో బీజేపీలోనే కొనసాగుతూ తన అసంతృప్తిని వెళ్లగక్కే అవకాశముందని కూడా అంటున్నారు. తనను కేవలం ఒక ప్రాంతానికే పరిమితం చేయడంపైన కూడా ఈటల రాజేందర్ గుర్రుగా ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంత వరకైనా పోరాడాతానని ఈటల అనడం పైనా కూడా సోషల్ మీడియాలో వివిధ కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటికే బండి సంజయ్, కిషన్ రెడ్డిలతో ఈటల రాజేందర్ కు అంత సంబంధాలు మంచిగా లేవని, ఈటల రాజేందర్ ఎందుకు అన్నారన్నది కాలమే నిర్ణయిస్తుందని అంటున్నారు.

# మూడింటిలో రెండు కార్పొరేషన్లపై గురి

**హైదరాబాద్,(భారత శక్తి)** తెలంగాణ రాజకీయాల్లో తదుపరి సమరం హైదరాబాద్ మహానగరం వేదికగా ప్రారంభం కానుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పాత 1955 నాటి యాక్టను రద్దు చేసి పాత గ్రేటర్‌ను మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించి, డివిజన్ల సంఖ్యను 150 నుండి ఏకంగా 300 కి పెంచి ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. కాంగ్రెస్ వేస్తున్న ఈ త్రిశూల వ్యూహాన్ని తిప్పికొట్టి, హైదరాబాద్‌పై ఎలాగైనా జెండా ఎగరేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ హైకమాండ్ తన వ్యూహాలకు పదును పెట్టింది.ఇందులో భాగంగానే ఇటీవల బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అత్యంత యువ లీడర్ నితిన్ నవీన్ హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు సుదీర్ఘంగా పర్యటించి, రాష్ట్ర కోర్ కమిటీ నేతలకు గట్టి వార్నింగ్ , దిశానిర్దేశం చేసి వెళ్లారు. నితిన్ నవీన్ తన అంతర్గత సమావేశాల్లో రాష్ట్ర నేతలకు అత్యంత స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. పట్టణ ప్రాంతాలు, ముఖ్యంగా హైదరాబాద్ వంటి కాస్మోపాలిటన్ సిటీలు ఎప్పుడూ బీజేపీకి బలమైన కోటలు. లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ చుట్టుపక్కల ఎంపీ స్థానాలు గెలిచినంత మాత్రాన సరిపోదు.. ఈ మూడు కార్పొరేషన్ల ఎన్నికల్లో మన సత్తా చాటకపోతే, తెలంగాణలో అధికారం చేపడతామనే బీజేపీ కల భవిష్యత్తులో కేవలం కలగానే మిగిలిపోతుంది అని ఆయన కుండబద్దలు కొట్టారు. నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను పక్కనబెట్టి, కలిసికట్టుగా పోరాడకపోతే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గ్రేటర్‌ను విభజించడం వెనుక కాంగ్రెస్ పొలిటికల్ స్కెచ్ ఉంది. ఓల్డ్ సిటీ పరిధిలోని హైదరాబాద్ , ఐటీ కారిడార్ ఉన్న సైబరాబాద్ , ఉద్యోగులు-మధ్యతరగతి ఎక్కువగా ఉండే మల్కాజ్‌గిరి .. ఈ మూడింటికీ వేర్వేరు వ్యూహాలు కావాలని నితిన్ నవీన్ స్పష్టం చేశారు. రాష్ట్ర బీజేపీ నేతలకు ఇవి కేవలం మున్సిపల్ ఎన్నికలు కావు.. వారి సొంత రాజకీయ భవిష్యత్తును, ఉనికిని చాటుకోవడానికి ఒక అగ్నిపరీక్ష. అందుకే జాతీయ అధ్యక్షుడి పర్యటన ముగిసిన వెంటనే తెలంగాణ బీజేపీ నేతలంతా గ్రేటర్ మున్సిపల్ పరిధిపై అంతర్గత కసరత్తు తీవ్రం చేశారు. గత 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 48 స్థానాలు గెలుచుకుని బీఆర్ఎస్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఇప్పుడు బీఆర్ఎస్ బాగా బలహీనపడిన తరుణంలో.. ఆ ఓటు బ్యాంక్ కాంగ్రెస్ వైపు వెళ్లకుండా పూర్తిగా తమ వైపు తిప్పుకోవడమే బీజేపీ ముందున్న అసలైన టాస్క్.కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ , మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల పరిధిలో ఐటీ ఉద్యోగులు, వలస ప్రజలు, ఇతర రాష్ట్రాల ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. ఈ సెగ్మెంట్ సాంప్రదాయకంగా ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఇష్టపడుతుంది కాబట్టి, ఇక్కడ క్షేత్రస్థాయిలో సరైన అభ్యర్థులను నిలబెడితే మేజర్‌గా లాభపడొచ్చని బీజేపీ భావిస్తోంది. ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలు, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు బూచీని చూపిస్తూ గ్రేటర్ ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, మూడు కార్పొరేషన్ల పరిధిలోని 300 డివిజన్లలోనూ బూత్ స్థాయి కమిటీలను పటిష్టం చేసే పనిలో బీజేపీ శ్రేణులు నిమగ్నమయ్యాయి.ఈ త్రిముఖ కార్పొరేషన్ పోరు తెలంగాణ భవిష్యత్తు రాజకీయ గమనాన్ని మార్చనుంది. కాంగ్రెస్ అధికార బలాన్ని, వ్యూహాలను తట్టుకుని నిలబడాలంటే బీజేపీ కేవలం సోషల్ మీడియా పాలిటిక్స్ నమ్ముకుంటే సరిపోదు.. క్షేత్రస్థాయిలో రోడ్ల పైకి వచ్చి పోరాడాల్సి ఉంటుంది. జాతీయ నాయకత్వం పంపిన అల్టిమేటంతో అప్రమత్తమైన తెలంగాణ బీజేపీ లీడర్లు.. ఈ ఎన్నికలను జీవన్మరణ సమస్యగా భావించి సరికొత్త కార్యాచరణతో ముందుకు కదులుతున్నారు. ఒకవేళ ఈ మూడు స్థానాల్లో బీజేపీ మెజారిటీ సాధిస్తే.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకునే గోల్డెన్ ఛాన్స్ దక్కుతుందని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు.

# సిటీలో వాకర్స్‌కు కష్టమే...

**హైదరాబాద్,(భారత శక్తి)** మన దేశంలో చాలా వరకు ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురై ఉంటాయి. ఈ నేపథ్యంలోప్రధాన నగరాల్లో పాదచారులకు అనుకూలమైన ఫుట్‌పాత్ లు ఎక్కడెక్కడ ఉన్నాయో 'స్టేట్ ఆఫ్ ఇండియన్ స్ట్రీట్స్ 2026' ఓ నివేదిక ను విడుదల చేసింది. పాదచారులకు సురక్షితంగా, సౌకర్యవంతంగా నడిచే ఫుట్‌పాత్‌లు ఎంత మేర అందుబాటులో ఉన్నాయనే అంశంపై ఈ అధ్యయనం నిర్వహించారు.

ఈ అధ్యయనం ప్రకారం దేశంలో అనుకూలమైన ఫుట్‌పాత్ లు ఈ నగరంలో ఉన్నాయో చూద్దాం..స్టేట్ ఆఫ్ ఇండియన్ స్ట్రీట్స్ ప్రకారం..ఫుట్‌పాత్ ల నిర్వహణ దేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో పాదచారులకు అనువైన ఫుట్‌పాత్‌ల శాతంలక్నో 28%, బెంగళూరు 25.9%,హైదరాబాద్ 15.1%, చెన్నై 13.9%, ముంబై, 5.5% గా ఉన్నాయి. ఇతర నగరాలతో పోలిస్తే లక్నోలో పాదచారుల కోసం మెరుగైన మౌలిక సదుపాయాలు ఉండటం వల్ల మొదటి స్థానంలో నిలిచింది. నగర ప్రణాళికలో పాదచారుల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఈ విజయానికి ప్రధాన కారణంగా పేర్కొన్నారు.ఐటీ హబ్‌గా పేరొందిన బెంగళూరు 25.9 శాతం ఫుట్‌పాత్‌లతో రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ 15.1 శాతంతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. నగరంలో కొన్ని ప్రధాన రహదారులపై ఆధునిక ఫుట్‌పాత్‌లు అభివృద్ధి చేసినప్పటికీ, ఇంకా విస్తృత స్థాయిలో మెరుగుదల అవసరమని నివేదిక సూచించింది.చెన్నై 13.9 శాతంతో నాలుగో స్థానంలో ఉండగా, దేశ ఆర్థిక రాజధాని ముంబై కేవలం 5.5 శాతంతో చివరి స్థానానికి పరిమితమైంది. అధిక జనసాంద్రత, రహదారులపై ఆక్రమణలు, పరిమిత స్థలం వంటి కారణాల వల్ల ముంబైలో పాదచారులకు అనువైన ఫుట్‌పాత్‌లు చాలా తక్కువగా ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది.భారత నగరాల్లో ఎక్కువ మంది రోజూ నడిచి ప్రయాణాలు చేస్తున్నప్పటికీ, వారికి తగిన ఫుట్‌పాత్‌లు లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆక్రమణలు, పార్కింగ్, నిర్మాణ పనులు, అసమానమైన ఫుట్‌పాత్‌లు పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని నివేదిక వెల్లడించింది.

**నివేదిక సూచించిన మార్గదర్శకాలు** పాదచారులకు అనుకూలమైన నగరాల అభివృద్ధి కోసం అన్ని నగరాల్లో వెడల్పైన, నిరంతరాయంగా కొనసాగే ఫుట్‌పాత్‌లు, దివ్యాంగులకు అనువైన ర్యాంపులు, జీబ్రా క్రాసింగ్‌లు, సురక్షిత రోడ్డు దాటే సౌకర్యాలు, మెరుగైన వీధి లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలను పెంచాల్సిన అవసరం ఉందని 'స్టేట్ ఆఫ్ ఇండియన్ స్ట్రీట్స్ 2026' నివేదిక స్పష్టం చేసింది. పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే నగరాలు నిజమైన అర్థంలో ప్రజలకు అనుకూలంగా మారతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో

# డ్యూయల్ బ్రాండింగ్ రాజకీయం

**ఖమ్మం,(భారత శక్తి)** రాజకీయాల్లో ఎప్పుడు, ఏ రంగులు ఎవరికి అంటుకుంటాయో ఊహించడం ఎవరి తరం కాదు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో నడుస్తున్న డ్యూయల్ బ్రాండింగ్ రాజకీయం చూస్తుంటే అలాగే ఉంటుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రత్యర్థులు ఎప్పుడూ టీడీపీ ఖాతాలోనే వేస్తుంటారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై వైసీపీ మార్క్ వేయడానికి ట్రై చేస్తుంటారు. అయితే, ఈ పొలిటికల్ ట్యాగ్‌లు కేవలం మాటలకే పరిమితం కాకుండా.. ఇప్పుడు ఏకంగా అధికారిక సభల ఫ్లెక్సీల సాక్షిగా బట్టబయలు కావడం ఖమ్మం జిల్లాలో పెద్ద హాట్ టాపిక్‌గా మారింది.ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో నిర్వహించన రైతు ఆశీర్వాద సభ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసి హాజరవుతున్నారు. ఇద్దరూ కలిసి ఒకే వేదికపైకి వస్తుండటంతో, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేశాయి. అయితే, సభా ప్రాంగణంతో పాటు ఇరువైపులా ఉన్న రోడ్ల పొడవునా వెలిసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇప్పుడు అసలు మ్యాటర్‌ను పక్కనబెట్టి జనాలకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తున్నాయి. ఇద్దరు నేతలకు వారి వారి పాత, కొత్త సానుభూతిపరులు వేర్వేరుగా డిజైన్ చేసిన ఫ్లెక్సీలు కట్టడమే ఇందుకు కారణం.ఒకవైపు రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ స్థానిక టీడీపీ సపోర్టర్లు, పాత మిత్రులు పెద్ద ఎత్తున బ్యానర్లు కట్టారు. రేవంత్ రెడ్డి పొలిటికల్ హిస్టరీని గుర్తుచేస్తూ, ఆయనలోని పాత లీడర్‌ను ఓన్ చేసుకునేలా ఈ బ్యానర్లు ఉన్నాయి. ఇక దీనికి పోటీగా.. మరోవైపు భట్టి విక్రమార్కకు మద్దతుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సపోర్టర్లు, వైఎస్సార్ అభిమానులు పోస్టర్లు, ఫ్లెక్సీలు వేసి కలరింగ్ ఇచ్చారు. ఒకే కాంగ్రెస్ ప్రభుత్వంలో నంబర్-1, నంబర్-2 స్థానాల్లో ఉన్న ఇద్దరు నేతలకు.. ఇటు తెలుగుదేశం, అటు వైసీపీ శ్రేణులు పోటీ పడి మరీ ఓన్ చేసుకోవడం చూసి, అసలు అక్కడ జరుగుతోంది కాంగ్రెస్ సభేనా? లేక ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ ఏమైనా షిఫ్ట్ అయ్యాయా? అని స్థానిక రైతులు ముక్కున వేలేసుకుంటున్నారు.రేవంత్ రెడ్డిని టీడీపీ వాడిగా, భట్టిని వైసీపీ వాడిగా ప్రజలు ముద్ర వేస్తుంటే.. వాటన్నింటినీ భరిస్తూ హస్తం గుర్తు కింద ఇద్దరూ కలిసి పాలిస్తున్నారు. కాస్త ఆలోచిస్తే ఇది కాంగ్రెస్ కు మేలే. అటు టీడీపీ, ఇటు వైసీపీ సానుభూతిపరుల మద్దతు కాంగ్రెస్ కే లభిస్తుంది.

# పల్లెనిద్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న

## ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి

**- గోనెగండ్ల మైనారిటీ కాలనీలో ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్ల పనులకు ఘనంగా భూమి పూజ**



**గోనెగండ్ల (భారత శక్తి)**గోనెగండ్ల: ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఎప్పుడూ ముందుండే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు. గతంలో గోనెగండ్ల పట్టణంలోని మైనారిటీ కాలనీలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు తమ కాలనీలో తాగునీటి కొళాయి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఆ సమయంలో ప్రజల సమస్యను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి , "మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ కాలనీలో ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి మీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ఆ మాటను నిలబెట్టుకుంటూ, ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు నేడు గోనెగండ్ల పట్టణంలోని మైనారిటీ కాలనీలో ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్ల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఖీచీూ శాఖ అధికారులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.మైనారిటీ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభిస్తోందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పనులు పూర్తయిన అనంతరం మైనారిటీ కాలనీలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి, ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు.

# 'డోస్' మూవీ రివ్యూ!



శుక్రవారం వచ్చిందనగానే ఓటీటీ లవర్స్ అంతా కూడా మలయాళం నుంచి ఏమైనా థ్రిల్లర్ సినిమాలు వచ్చాయేమోనని తప్పకుండా సెర్చ్ చేస్తారు. అందుకు కారణం ఈ జోనర్ నుంచి వచ్చే మలయాళ సినిమాలు ఒక రేంజ్ లో ఆకట్టుకుంటాయనే నమ్మకం. అలాంటి ఆడియన్స్ ఆసక్తికి తగినట్టుగానే ఈ శుక్రవారం ( జులై 10)వ తేదీన ఒక సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పేరే 'డోస్'. సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్ లో రూపొందిన ఈ సినిమా, 'అమెజాన్ ప్రైమ్'తో పాటు లైన్స్ గేట్ ప్లే .. 'ఆహా'లోను అందుబాటులో ఉంది. ప్రకాశ్ (సిజూ విల్సన్) ఒక కార్పొరేట్ హాస్పిటల్లో డాక్టర్ గా పనిచేస్తుంటాడు. అతని భార్య దివ్య ( కృషా కురూప్) అనారోగ్యంతో బాధపడుతూ ఉంటుంది. ఆమె అంటే అతనికి చాలా ఇష్టం. అందువలన ఆమె కోసం హాస్పిటల్ కి అందుబాటులోనే అతను నివసిస్తూ ఉంటాడు. అదే హాస్పిటల్లో అరుంధతి (దృశ్య రఘునాథ్) పనిచేస్తూ ఉంటుంది. చాలా కేసులు ఆమెనే డీల్ చేస్తూ ఉంటుంది. ఆమె భర్త 'పీటర్' మీడియాలో వర్క్ చేస్తుంటాడు. గతంలో ప్రకాశ్ .. అరుంధతి ప్రేమించుకుంటారు. అయితే కొన్ని కారణాల వలన ఆమెను ప్రకాశ్ పెళ్లి చేసుకోలేకపోతాడు. గర్భవతి అయిన తనని వదిలేసి వెళ్లిన అతనిపై అరుంధతి కోపంగా ఉంటుంది. ఇద్దరూ మాట్లాడుకోపోయినప్పటికీ, ఒకే హాస్పిటల్లో పనిచేస్తుంటారు. అక్కడే జూనియర్ డాక్టర్ గా 'నిఖిల్' పనిచేస్తుంటాడు. ఆ హాస్పిటల్ కి 'సీఈఓ' గా ఉన్న గోపీనాథ్ ( జగదీశ్) కూతురు 'అభిరామి'ని అతను ప్రేమిస్తూ ఉంటాడు. అయితే నిఖిల్ ధోరణి నచ్చని కారణంగా అభిరామి అతనికి దూరంగా ఉంటుంది. కొన్ని రోజులుగా ప్రకాశ్ చాలా డిప్రెషన్ లో ఉంటాడు. ఎందుకంటే తను టేకప్ చేసిన కేసులన్నీ ఫెయిల్ అవుతుంటాయి. పేషంట్లు ఒకరి తరువాత ఒకరిగా చనిపోతుంటారు. తనపై గల కోపంతో అరుంధతినే ఇలా చేస్తుందనే అనుమానం అతనికి కలుగుతుంది. ఫలితంగా ఈ కేసును పరిష్కరించడానికి పోలీస్ ఆఫీసర్ వివేక్ (అశ్విన్ కుమార్) రంగంలోకి దిగుతాడు. అతని ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి నిజాలు బయటపడతాయి? నేరస్థులు ఎవరు? అనేది మిగతా కథ. ఈ కథ చాలావరకూ హాస్పిటల్ చుట్టూ తిరుగుతుంది. హాస్పిటల్లోని రోగులు అనుమానాస్పదంగా చనిపోతుంటారు. ఆ మరణాలవెనుక ఎవరున్నారు? అందుకు గల కారణాలు ఎలాంటివి? ఏ కేసును పరిష్కరించడానికి రంగంలోకి దిగిన పోలీస్ ఆఫీసర్ వివేక్ ఎలాంటి సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది ఈ కథలోని ప్రధానమైన అంశం. మెడికల్ మాఫియా .. మెడికల్ థ్రిల్లర్ నేపథ్యంలో అడపాదడపా సినిమాలు వస్తూనే ఉన్నాయి. ఒక మెడిసిన్ ను టెస్ట్ చేయడం కోసం .. హాస్పిటల్ కి వచ్చిన అమాయక కుటుంబాలను టార్గెట్ చేయడం వంటి కథలు గతంలో వచ్చాయి. అయితే అందుకు భిన్నమైన ఒక కథతో రూపొందినదిగా 'డోస్' కనిపిస్తుంది. ఇద్దరు డాక్టర్ల మధ్య ప్రేమ వ్యవహారం, వారి వృత్తిపై ఎలాంటి ప్రభావం చూపించిందనేది ఈ కథలోని సారాంశం. ఈ కథ మొదలైన మొదటి అరగంట వరకూ, ఏం జరుగుతుందనేది మనకి అర్థం కాదు. ఆ తరువాతనే ఒక్కో విషయం ప్రేక్షకులకు అర్థమవుతూ ఉంటుంది. హీరో అనుమానాలు .. అన్వేషణలతో ఫస్టు పార్టు, అందుకు సంబంధించిన పోలీస్ ఆఫీసర్ ఇన్వెస్టిగేషన్ తో సెకండ్ పార్టు సాగుతాయి. ఆడియన్స్ కూడా తమకి తెలియకుండానే ఇన్వెస్టిగేట్ చేయడం మొదలుపెడతారు. వాళ్ల సందేహాలు నర్సులు .. జూనియర్ డాక్టర్ల చుట్టూ తిరుగుతూ ఉంటాయి. ఇలాంటి కథలలో నేరస్థులు ఎవరనేది ఎలాంటి పరిస్థితులలో ఆడియన్స్ గెస్ చేయకూడదు. గెస్ చేశారంటే ఆ కథ .. స్క్రీన్ ప్లే చాలా బలహీనంగా అల్లుకోవడం జరిగిందని అర్థం చేసుకోవాలి. ఈ కథలో కూడా కొన్ని పాత్రలపైకి అనుమానాలు వెళతాయి. అయితే కావాలని ఆడియన్స్ దృష్టిని అటు వైపు తీసుకెళ్లినట్టుగా అనిపించదు.

ఆ తతంగం చాలా సహజంగా జరిగిపోతుంది. ఇక అసలైన నేరస్థులు ఎవరనేది కూడా దర్శకుడు చెప్పేంత వరకూ చాలామంది కనుక్కోలేరు. ఈ కథలో సస్పెన్స్ ఉంది .. మిస్టరీ ఉంది. సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్లోనే నడుస్తుంది. అయితే సాధ్యమైనంత వరకూ సహజత్వానికి దగ్గరగా చూపించడానికి ప్రయత్నించారు. ఎలాంటి హడావిడి లేకుండా సింపుల్ గా జరిగిన ఈ ఆవిష్కరణ కొంతవరకూ ప్లస్ అయితే, మరికొంతవరకూ మైనస్ అయిందని కూడా చెప్పుకోవచ్చు. నటీనటుల నటన గురించి చెప్పుకునేంత స్థాయిలో పాత్రలను మలచలేదు. విష్ణుప్రసాద్ ఫొటోగ్రఫీ .. గోపీసుందర్ నేపథ్య సంగీతం ఫరవాలేదు. శ్యామ్ శశిధరన్ ఎడిటింగ్ వర్క్ కూడా ఓకే. సహజమైన మలుపులు .. గెస్ చేయలేని ట్విస్ట్ ఈ కథకి ప్రధానమైన బలంగా కనిపిస్తాయి అంతే.

## ఉత్కంఠకు గురిచేసే సూపర్‌హీరో బాబు

అర్జున్ దాస్, శాండీ మాస్టర్ ప్రధానపాత్రల్లో నటించిన ద్విభాషాచిత్రం 'సూపర్ హీరో బాబు'. విఘ్నేష్ వేణుగోపాల్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కేఎస్ సినిష్ నిర్మాత. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని శుక్రవారం విడుదల చేశారు. ఇది సూపర్‌హీరో కథాంశమని టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ కూడా చెప్పకనే చెబుతున్నది. ఉత్కంఠకు గురిచేసే కథ, కథనాలతో ఈ సినిమా సాగుతుందని, అర్జున్‌దాస్, కథానాయిక తేజు అశ్విని, శాండీ మాస్టర్ కాంబినేషన్ సీన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, సమర్పణ: సోల్జర్స్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, నిర్మాణం రెడాక్టడ్ స్టూడియోస్.



### షూటింగ్‌లో గాయపడిన రాశీ ఖన్నా..

## నొప్పిని భరిస్తూనే కీలక షెడ్యూల్ పూర్తి

టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రాశీ ఖన్నా షూటింగ్ సందర్భంగా గాయపడిన విషయం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్, నటి విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రాశీ ఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ప్రమాదంలో ఆమె గాయపడినప్పటికీ, ధైర్యంగా షూటింగ్ పూర్తి చేయడం విశేషంగా మారింది. తాజాగా ఈ విషయాన్ని రాశీ ఖన్నా స్వయంగా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతున్న సమయంలో గాయపడినట్లు తెలిపిన ఆమె, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ షూటింగ్‌ను మధ్యలో నిలిపివేయలేదని వెల్లడించింది. తన సినీ ప్రయాణంలో ఇదే అత్యంత కఠినమైన షూటింగ్ షెడ్యూల్ అని పేర్కొంది. గాయం కారణంగా తీవ్ర అసౌకర్యం ఎదురైనా, చిత్రబృందం సహకారం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లే ఆ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగానని రాశీ తెలిపింది. ముఖ్యంగా సహనటులు అక్షయ్ కుమార్, విద్యా బాలన్‌తో పాటు యూనిట్ సభ్యులు తనకు అండగా నిలిచారని ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ఈ సినిమాలో ప్రముఖ నటులు సుదేశ్ లెహ్రి, విజయ్ రాజ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే బాలీవుడ్‌లో మంచి అంచనాలు నెలకొన్నాయి. అనీస్ బజ్మీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవ్వులతో పాటు వినోదాన్ని పంచేలా తెరకెక్కుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. రాశీ ఖన్నా గాయపడిన వార్త తెలిసిన వెంటనే అభిమానులు ఆమె త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, విశ్రాంతి తీసుకుంటూనే మిగిలిన షూటింగ్‌కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. షూటింగ్‌లో ఎదురైన ఇబ్బందులను అధిగమించి తన వృత్తిపట్ల అంకితభావాన్ని చాటుకున్న రాశీ ఖన్నాపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ప్రమోషనల్ పోస్ట్‌కు పదిలక్షలు?


సినిమాల పరంగా విజయాలు తక్కువే అయినా అచ్చ తెలుగందం శ్రీలీల క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. అందుకు యూత్‌లో ఈ భామకున్న ఫాలోయింగ్‌ను కారణంగా చెప్పొచ్చు. చూడముచ్చటైన రూపలావణ్యం, చలాకీ నటనతో ఈ భామ కుర్రకారులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సొగసరి సినిమాల కంటే సోషల్‌మీడియా ద్వారానే భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 17 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలో ఒక్క ప్రమోషనల్ పోస్ట్‌కు ఆమె 5 నుంచి 10 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా నెలరోజుల్లో దాదాపు 50 లక్షల వరకు ఈ భామ ఆర్జిస్తున్నదని ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. సోషల్‌మీడియాలో బ్రాండ్ కొలాబరేషన్స్ ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్న కథానాయికల్లో శ్రీలీల ఒకరని చెబుతున్నారు. మరి ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కానీ.. ట్రేడ్ వర్గాల్లో మాత్రం బాగా ప్రచారమవుతున్నది.



## కనకరాజు వచ్చేది

# ఆరోజే!

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని ఆగస్ట్ 7న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇండియన్-కొరియన్ కల్చర్ కలబోతగా హారర్ కామెడీతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో వరుణ్‌తేజ్ ఓ చేతిలో కత్తి, మరో చేతిలో గ్రెనేడ్ పట్టుకొని రఫ్ అండ్ అల్ట్రాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. కొరియన్ గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ కథలో వరుణ్‌తేజ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: మేర్లపాక గాంధీ.



# మళ్లీ పుట్టే ప్రేమ 'శ్రీశ్రీ'



మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా వందకోట్ల విజయాలను తెలుగులో అందుకున్న మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్.. మరో స్ట్రయిట్ ప్రేమకథతో మళ్లీ తెలుగు ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. ఈ చిత్రం ద్వారా రవి నెలకుదితి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. పూజా హెగ్డే కథానాయిక. శ్రీలక్ష్మీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. శుక్రవారం నిర్మాతలు ఈ సినిమా టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ఈ సినిమాకు 'శ్రీశ్రీ' అనే ఆహ్లాదకరమైన టైటిల్‌ని ఖరారు చేశారు. 'లవ్ విల్ స్పార్క్ అగైన్' అనేది ఉపశీర్షిక. కాంపౌండ్ వాల్‌పై కూర్చుని సరదాగా కబుర్లాడుకుంటున్న దుల్కర్ సల్మాన్, పూజాహెగ్డేలను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. బ్లూ షర్ట్, గ్రే ట్రౌజర్, కళ్లద్దాలతో చిరునవ్వులు చిందిస్తూ దుల్కర్ కనిపిస్తే, లైట్ బ్లూ సల్వార్ సూట్‌లో అతని వైపు చూసి మనసారా నవ్వుతూ పూజా హెగ్డే కనిపిస్తున్నది. ఇద్దరూ క్లాస్‌మెట్స్ అని పోస్టర్ చెబుతున్నది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ ప్రేమకథకి కెమెరా: అనయ్ ఓం గోస్వామి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సహనిర్మాత: ఇషాన్ సక్సేనా.

# చిన్నమ్మ సంగతి ఏంటీ

**రాజమండ్రి,(భారత శక్తి)** రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంధ్రీశ్వరికి ఈ టర్మ్ లో కీలక పదవి దక్కే అవకాశం లేనట్లే ఉంది. కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరిగినప్పుడల్లా ఆమె పేరు పదే పదే వినిపించడం చివరి నిమిషంలో దక్కకపోవడం జరుగుతుంది. ఈసారి కూడా అదే జరుగుతుందోమేనన్న ఆందోలన చిన్నమ్మ అభిమానుల్లో ఉంది. త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పురంధ్రీశ్వరికి మళ్లీ పదవి దక్కుతుందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. కానీ కష్టమేనని చెబుతున్నారు. అందుకు అనేక కారణాలున్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా, ఎన్టీఆర్ కుమార్తెగా ఆమె పార్టీ కోసం బాగా పనిచేసినప్పటికీ కొన్ని కారణాలు ఆమె పదవికి అడ్డం పడుతున్నాయన్నది హస్తిన వర్గాల నుంచి అందుతున్న సమాచారం. 2024లో కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ఆమె కేంద్ర మంత్రి పదవి వస్తుందని అనుకున్నారు. కానీ నర్సాపురం పార్లమెంటు సభ్యుడు శ్రీనివాసవర్మను కేంద్ర మంత్రివర్గంలోకి అనూహ్యంగా తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీకి మాత్రం రెండు పదవులు లభించాయి. తెలంగాణలో ఎనిమిది స్థానాలను గెలవడంతో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. టీడీపీ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న గుంటూరు పార్లమెంటుసభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ప్రధాన కారణం. ఆయనను కేంద్ర మంత్రి వర్గం నుంచి తప్పించే ఛాన్సులు అయితే లేవు. ఎందుకంటే పెమ్మసాని లోకేశ్ కు, చంద్రబాబుకు అత్యంత ఆప్తుడు. పెమ్మసాని కమ్మ సామాజికవర్గం కావడంతో ఇకపురంధ్రీశ్వరికి ఆకోటాలో మంత్రివర్గంలో చోటు కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఇక జాతీయ అధ్యక్ష పదవి అనికొన్నాళ్లు పురంధ్రీశ్వరి పేరు వినిపించింది. కానీ అది సాధ్యం కాలేదు. తర్వాత స్పీకర్ పదవి అన్నారు. ఓంబిర్లాను ఆ పదవి నుంచి తప్పించే అవకాశాలు లేవు. పురంధ్రీశ్వరి కి కేంద్రంలో కీలకమైన పదవులు ఈసారి అంటే రానున్న మూడేళ్ల కాలంలో దక్కే అవకాశం లేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి, ఇక్కడ పురంధ్రీశ్వరి ఎంపీగా మరొకసారి విజయం సాధిస్తే అప్పుడు చూడొచ్చులే అన్న ధోరణిలో కేంద్ర నాయకత్వం ఉందని తెలిసింది. మొత్తం మీద చిన్నమ్మకు ఈ టర్మ్ లో మాత్రం ఎటువంటి పదవులు.. ఇటు ప్రభుత్వంలో కానీ, అటు పార్టీలో కానీ దక్కే అవకాశాలు లేవన్నది వాస్తవం. అందుకే పురంధ్రీశ్వరి రాజమండ్రి నుంచి మరోసారి గెలిచేందుకు బేస్ ను పటిష్టం చేసుకునేందుకే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు

### ఒక అడుగు ముందుకు..
# రెండడుగులు వెనక్కి

**విశాఖపట్టణం (భారత శక్తి):** పీవీఎన్.మాధవ్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిచితమైన పేరు. కమలం పార్టీ ఆంధ్రప్రదేశ్ సారథిగా సరిగ్గా ఏడాది క్రితం బాధ్యతలు చేపట్టారు. టీడీపీ, బీజేపీ, జనసేన నేతృత్వంలో ఏపీలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2025 జూలై 8న ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. దగ్గుబాటి పురంధేశ్వరి నుంచి ఈ హోదా అందుకున్న ఆయన ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నుంచి రాజకీయ జీవితం ప్రారంభించిన యువ నాయకుడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ చదివిన ఆయన 2017లో గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఉత్తరాంధ్రకు చెందిన బీసీ వర్గానికి చెందిన ఆయన తండ్రి పీవీ చలపతిరావు ఏకీకృత ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు.

ఈ కుటుంబ వారసత్వం, సంస్థాగత అనుభవం ఆయన నియామకానికి కారణమయ్యాయి. విజయవాడలో ఏబీవీపీ స్థాపన దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీలో మాధవ్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు పూలమాల వేసి, తెలుగు కవి విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి మాలలు వేశారు. లెనిన్ సెంటర్‌ను విశ్వనాథ సత్యనారాయణ పేరిట మార్చాలని డిమాండ్ చేశారు. 'పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లి, గ్రాస్‌రూట్ స్థాయిలో బలోపేతం చేస్తాం. ప్రతి కార్యకర్త నాయకుడిలా భావించి, క్రమశిక్షణతో, జాతీయ స్ఫూర్తితో పనిచేయాలి' అని ప్రతిజ్ఞ చేశారు. అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పురంధేశ్వరి ఆయన నాయకత్వంలో పార్టీ మరింత ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.మాధవ్ నాయకత్వంలో బీజేపీ సంస్థాగతంగా చురుకుగా ముందుకు సాగుతోంది. 2026 జూన్ 30న రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఇన్‌ఛార్జిలను నియమించారు. ఇది పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలపరచడానికి చేపట్టిన చర్య. 'మన ఊరు ? మన జెండా' కార్యశాలలు నిర్వహించి, పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను గ్రామ గ్రామానికి, ఇంటింటికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. కొత్త జిల్లాలతో కమిటీలు ఏర్పాటు చేసి, గ్రామ స్థాయి నుంచి బూత్ వరకు నిర్మాణం పటిష్టం చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కూటమి ప్రభుత్వంలో బీజేపీకి నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల టికెట్ల విషయంలో క్యాడర్‌లో అసంతృప్తి ఉందని ముందుగా చెప్పినట్లే ఉంది. అయితే మాధవ్ నాయకత్వంలో బీజేపీ మరింత ప్రాధాన్యత సాధించాలని, ఎమ్మెల్యేలు, ఎంపీల సంఖ్యను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకురావడం, కూటమిలో బీజేపీకి మరిన్ని అవకాశాలు కల్పించడం వైపు దృష్టి పెట్టారు. రెండేళ్ల కూటమి పాలనలో రాజ్యసభలో రెండు సీట్లు, ఒక ఎమ్మెల్సీ సీటు దక్కినప్పటికీ, మరిన్ని కీలక పదవులు కోరుతున్నారు.2026 జూన్‌లో తిరుపతిలో ఎన్డీఏ విజయోత్సవ సభలో మాధవ్ మాట్లాడుతూ, 'డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్ర అభివద్ధి వేగంగా జరుగుతోంది. రూ.14 లక్షల కోట్ల ప్రాజెక్టులు వాస్తవరూపం దాలుస్తున్నాయి' అని చెప్పారు.


కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కూటమి విజయాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నేతత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రశంసించారు. యువతను వికసిత భారత్ కోసం రాజకీయాల్లోకి రావాలని, సాంకేతికత, ఆవిష్కరణలపై దష్టి పెట్టాలని సూచించారు.మాధవ్ తన ఏడాది కాలంలో పార్టీ బలం గణనీయంగా పెరిగిందని, మరింత పుంజుకుంటామని చెప్పారు. సంస్థాగత నిర్మాణం బలపడిందని, అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అయితే క్యాడర్‌లో అధికారంలో ఉన్నామా అన్న అనుమానం ఉందని, ఇంకా జోరు పెంచాలని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు సీనియర్ నాయకులు నిశ్శబ్దంగా ఉన్నారని, స్థానిక సంస్థల టికెట్లలో బీజేపీకి తగిన వాటా రావాలని ఒత్తిడి ఉంది. అయితే మాధవ్ నాయకత్వంలో 28 జిల్లాల ఇన్‌ఛార్జిల నియామకం, గ్రామ స్థాయి కార్యక్రమాలు పార్టీని మరింత చురుకుగా మార్చాయని అభిప్రాయం కూడా ఉంది. మొత్తం మీద ఏడాదిలో సంస్థాగతంగా కొన్ని అడుగులు ముందుకు పడ్డాయి, కానీ క్యాడర్‌లో మరిన్ని ఫలితాలు ఆశిస్తున్నారుఇది మాధవ్ ఏడాది కాలంలో జరిగిన ముఖ్య అంశాల సమగ్ర సమీక్ష. పార్టీ బలోపేతం కోసం ఇంకా చేయవలసినవి చాలా ఉన్నాయని నాయకులు అభిప్రాయపడుతున్నారు.

### ఏడు బృందాలతో
# నిందితుడి వేట
## – సీపీ తరుణ్ జోషి

**రంగారెడ్డి (భారత శక్తి)**షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన ఆరుగురి హత్యలనై ఫ్యూచర్ సిటీ సిపి తరుణ్ జోషి స్పందించారు. రాత్రి హత్య జరిగినట్లు మాకు సమాచారం వచ్చింది. రెండు ప్లేస్ లలో హత్య జరిగింది. మొదట షాబాద్ లోని భాధితురాలి ఇంట్లోకి రాత్రి 11 గంటలకు వెళ్ళాడు. అక్కడ భాధితురాలి తల్లి, నానమ్మ ను హత్య చేసాడని అన్నారునిందితుడు రాజ్ కుమార్ పై మే 16 న ఫోక్సో కేసు నమోదు అయ్యింది.

ఈ కేసులో అతనికి బెయిల్ దొరికింది.. అతనికి భార్య.. ఇద్దరు పిల్లలు ఉన్నారు.. భాధితురాలికి తల్లి, నానమ్మ ఉన్నారు. కత్తి తో తల్లి ని నానమ్మ ను చంపాడు. ఆ తరువాత బాలికను నగర్ కుంట దగ్గరికి తీసుకెళ్లి చెరువు దగ్గర హత్య చేసాడు. ఆ తరువాత తన ఇంటికి వెళ్లి తన భార్య, పిల్లలను చంపాడు. రాజ్ కుమార్ తల్లిదండ్రులకి కాల్ చేసి నేను అరుగురిని చంపాను... నేను కూడా చనిపోతున్నాను అని చెప్పాడు. మృతదేహాలను ఆసుపత్రి కి తరలించాము.. రాజ్ కుమార్ ప్రస్తుతం పరారి లో ఉన్నాడు? ఏడు పోలీసు బృందాలు నిందితుని కోసం గాలింపు చేపట్టాయిని వెల్లడించారు.

# రతనాల సీమగా మారుతున్న రాయలసీమ



**తిరుపతి,(భారత శక్తి)** ఫ్యాక్షన్ గొడవలు.. బాంబులు.. కొట్లాటలు.. ప్రాణాలు తీయడాలు.. ఇవి సినిమాలో మాత్రమే కాదు.. రాయలసీమలో రియల్ గా జరిగేవి. ఐదు రూపాయల కోసం దారుణాలు జరుగుతాయని ఓ సినిమాలో చూపించారంటే.. రాయలసీమలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు . ఒకప్పుడు శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించిన రాయలసీమ.. కరువుకు కేరాఫ్ అడ్రస్. వలసలకు కేరాఫ్ అడ్రస్. దారిద్రానికి కేరాఫ్ అడ్రస్. కానీ ఇప్పుడు మారిపోయింది. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాయలసీమ తనముఖ చిత్రాన్ని ఈసారి పూర్తిగా మార్చుకుంటున్నది. ఒక నివేదిక ప్రకారం రాయలసీమ ప్రాంతంలో సుమారు 4.58 లక్షల పెట్టుబడులను కంపెనీలు పెడుతున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ ఏకంగా 275 పారిశ్రామిక ప్రాజెక్టులు వివిధ దశలో ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా బెంగళూరు, కర్ణాటక సరిహద్దు చుట్టుపక్కల ప్రాంతాలు వివిధ రంగాల పెట్టుబడులతో నిరంతరం అభివృద్ధి చెందుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉంటుంది. ఒకప్పుడు ఏమో గాని.. ఇప్పుడైతే అత్యంత ఆశాజనకమైన అభివృద్ధి ప్రాంతాలలో ఒకటిగా నిలవబోతోంది. ఒకప్పుడు ఈ ప్రాంతం కరువు భూమిగా పేరుగాంచింది. ఇప్పుడు పునర్పాదక ఇంధనం.. తయారీరంగం.. లాజిస్టిక్స్.. వంటి రంగాలలో మొత్తంగా 275 పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు కాబోతున్నాయి. ఫలితంగా రాయలసీమ దక్షిణ భారతదేశంలోనే అత్యంత పెద్దదైన పారిశ్రామిక కేంద్రంగా రూపాంతరం చెందబోతోంది.రాయలసీమ లో అన్నమయ్య.. సత్యసాయి.. అనంతపురం.. నంద్యాల.. కడప.. కర్నూలు.. తిరుపతి వంటి ఏడు జిల్లాలు ఉన్నాయి.. ఈ ఏడు జిల్లాలు బెంగళూరు.. హైదరాబాద్.. చెన్నై నగరాలతో అనుసంధానం చేసే జాతీయ ప్రధాన రహదారులను కలిగి ఉన్నాయి. అనంతపురం కర్ణాటక సరిహద్దుకు 55 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సత్య సాయి పుట్టపర్తి 75 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ ప్రాంతంలో హిందూపూర్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు 20 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కర్నూలు 95 కిలోమీటర్లు.. నంద్యాల 150 కిలోమీటర్లు.. కడప 150 కిలోమీటర్లు.. అన్నమయ్య 140 కిలోమీటర్లు.. తిరుపతి 2.0 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. 4.5 లక్షల కోట్ల పెట్టుబడి ద్వారా మొత్తంగా 3.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలుస్తోంది.. పునరుత్పాదక శక్తి తయారీ.. ఎలక్ట్రానిక్స్.. ఆహార శుద్ధి.. సిమెంట్.. లాజిస్టిక్స్.. వస్త్ర పరిశ్రమ వంటి రంగాలలో ఇక్కడ కర్మాగారాలు ఏర్పాటు కాబోతున్నాయి. అతిపెద్దదైన సౌర. పవన విద్యుత్ ప్రాజెక్టులకు రాయలసీమ కేంద్రంగా మారబోతోంది.గ్రీన్కో సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కర్నూలులోని పిన్నపురం ప్రాంతంలో ఏర్పాటు కాబోతోంది. ఈ ప్రాజెక్టు మీద గ్రీన్కో కంపెనీ 30 వేల కోట్లకు పైగా పెట్టుబడి పెడుతోంది.. ఈ ప్రాజెక్టు మొత్తం 5230 మెగా వాట్ల సామర్థ్యంతో పనిచేస్తుంది. ఇందులో మూడు వేల మెగావాట్లు సౌర విద్యుత్.. 550 మెగావాట్లు పవన, 1680 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీలు ఉన్నాయి.జె?ఎస్ డ బ్ల్యూ రాయలసీమ సమీకృత ఉక్కు కర్మాగారం. కడప ప్రాంతంలో రాయలసీమ సమీకృత ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు జె?ఎస్ డ బ్ల్యూ స్టీల్ 16,350 కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ కర్మాగారం ప్రారంభ సామర్థ్యం 2 ఎంటీపీఏ గా ఉంది. భవిష్యత్ కాలంలో అది 5 ఎంటీపీఏ కు విస్తరించే అవకాశం ఉంది. దీనిద్వారా పదివేల మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుంది.సత్యసాయి అనంతపురం జిల్లాలో 72 గిగా వాట్ల సామర్థ్యంతో సోలార్ పార్కులు ఏర్పాటు కాబోతున్నాయి. ఇందులో మడకశిర సోలార్ పార్క్ ఏడువేల కోట్లతో ఏర్పాటు కాబోతోంది. యశస్వ పవర్ ప్రాజెక్ట్ 2 మెగా వాట్లు.. ఎన్టిపిసి సోలార్ పార్క్ 1.2 గిగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు కాబోతోంది.సత్యసాయి జిల్లాలో 51,300 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో రాయలసీమలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టును ఏర్పాటు చేస్తోంది. ఇవి మాత్రమే కాకుండా ఇండి చిప్ సెమీ కండక్టర్ ప్రాజెక్ట్ కర్నూలు ప్రాంతంలో ఏర్పాటు కాబోతోంది. 14,000 కోట్ల పెట్టుబడితో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే రెండు నుంచి మూడు సంవత్సరాల వ్యవధిలో నెలకు 10,000 నుంచి 50 వేల వేపర్లను ఇక్కడ ఉత్పత్తి చేస్తారుతిరుపతిలో 2,500 కోట్ల వ్యయంతో రాయల్ ఎన్ఫీల్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కాబోతోంది. కంపెనీ వార్షిక ఉత్పత్తికి అదనంగా 9 లక్షల మోటారు సైకిళ్లను తయారుచేస్తారు. 5000 నుంచి 15వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి.క్యారియర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ.. శ్రీ సిటీ ప్రాంతంలో 1000 కోట్ల ఖర్చుతో కొత్త ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి ప్రాంతంలో లక్ష కోట్ల విలువైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయబోతున్నారు. దక్షిణ కొరియాలోని పేరుపొందిన పాదరక్షల తయారీ సంస్థ హ్వా సింగ్ అనే కంపెనీ 898 కోట్ల పెట్టుబడితో చిత్తూరులో తన మొట్టమొదటి భారతీయ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతోంది. మొత్తంగా 17,000 మందికి ఉద్యోగాలు కల్పించబోతోంది.రిలయన్స్ రిటైల్ పానీయాల కేంద్రం కర్నూల్ లోని ఓర్వకల ప్రాంతంలో ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో వందల కోట్ల పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. 5000 మందికి ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఉద్యోగాలు ఇవ్వబోతోంది.

# పరుగులు పెడుతున్న అమరావతి



**విజయవాడ,(భారత శక్తి)** తెలంగాణ ఉద్యమం ప్రాంతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఆ సమయంలో పార్టీల, వర్గాల ఒక లక్ష్యం కోసం కట్టుబడ్డారు. ఆ యుద్ధ భావననతోనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది. ఆంధ్రాప్రాంత ప్రజలు వ్యతిరేకించినా.. తెలంగాణ మొత్తం ఏకమైంది. లక్ష్యం చేరుకుంది. అలాంటి ఐక్యత ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో కనిపించడం లేదు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా రాజధాని లేని రాష్ట్రంగానే మిగిలిపోయింది. సీఎం చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి కోసం సంకల్పం తీసుకున్నారు. రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. రాజధాని నిర్మాణ పనలూ వేగంగా జరుగుతున్నాయి. అయితే ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిని వ్యతిరేకించడంతో రాజధానికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. రాజకీయ వాతావరణం, వ్యక్తిగత వ్యూహాలు, అధిష్టాన ఉద్దేశాల కారణంగా సమస్య మరింత క్లిష్టంగా మారింది.ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఒక బ్రాండ్ తీసుకురావడానికి సీఎం చంద్రబాబునాయుడు అహర్నిలు కష్టపడుతున్నారు. అమరావతి పరపతి మాత్రమే కాదు, హక్కు కూడా. పార్లమెంట్ ద్వారా అమరావతిని రాష్ట్ర రాజధానిగా ధ్రువీకరించి తీర్మానం ఉన్నప్పటికీ, అమరావతి ప్రాధాన్యతను అభివృద్ధి, ఆర్థిక పునర్రూపకల్పన, రైతు సంకల్పంతో కూడిన సామాజిక ఒప్పందంగా చూడాలి. ఎన్నో వేల ఎకరాలు దిగుబడిలేని భూములను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చి తమ భవిష్యత్‌కు బాటలు వేసుకున్నారు. ప్రాజెక్టులు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల రూపొందింపు ఈ పట్టదారుల ఆశలపై ఆధారపడి ఉన్నాయి.అయితే రాజకీయంగా పరిస్థితి మరోలా ఉంది. రాష్ట్రపతి స్థాయిలో అమరావతి నిర్ణయాన్ని సైతం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు, అధికారం కోల్పోయిన తర్వాత కూడా రాజధాని నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్నారు. భవిష్యత్‌లో 'మావిగన్' అంటూ కొత్త రాగం ఎత్తుకున్నారు. ఇలాంటి రాజకీయ వ్యతిరేకతలు అమరావతికి ఆటంకంగా మారుతున్నాయి.

పార్లమెంటు ఆమోదం ఉన్నా, రాష్ట్ర స్థాయిలో అమలుకు అనేక సాంకేతిక, న్యాయపరమైన అంశాలు ఉన్నాయి. భూమి బదిలీలు, ప్రాజెక్ట్ ఫండింగ్, స్థానిక సంస్థల మంజూరు, వ్యవసాయ పరిష్కారాల అమలు వంటి పనులు అంతులేని కార్యయజ్ఞాలుగా మారతాయి. పెట్టుబడుల ప్రవాహం, మౌలిక వసతుల బహిర్గతత, ప్రభుత్వ లాజిస్టిక్స్ అన్ని సమన్వయం కావాలి. ఇదే సమయంలో రాజకీయ ఆందోళనలు, సహకారంతో కూడని పరిస్థితులు ఈ పనులను ఆలస్యం చేస్తాయి.అమరావతి నిర్మాణం వలన ఏర్పడే ప్రత్యక్ష ప్రయోజనాలు చాలా స్పష్టంగా కనిపిస్తాయి. స్థానిక ఉపాధి అవకాశాలు, దారిద్ర్య తగ్గింపు, నగరీకరణ ద్వారా సేవల అందుబాటు. అయితే ఈ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఆలస్యాలు, వివాదాలు ఎక్కువితే రైతుల ఆర్థిక భరోసా విచ్ఛిన్నం అవుతుందని భయంకరం. ప్రత్యేకంగా భూములను ఇచ్చిన రైతులు వారి జీవనాధారం మెరుగుపడుతుంది.

రైతుల హక్కులు, పునరావాసం, పరిహారం, భవిష్య రక్షణ వంటి అంశాలు చట్టపరంగా భరోసా ఇవ్వాలి.అమరావతి నిర్మాణం ప్రజల ఆశలు, ఆశయాలతో కూడిన సంకల్పం. రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని సంక్లిష్టం చేయడం బాధాకరం. రాజధాని ఇబ్బందులను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ రాష్ట్రాన్ని ఇంకా ఎంతకాలం రాజధాని లేకుండా చేస్తారు. ఇప్పటికైనా ప్రజల్లో మార్పు రావాలి. రాజధాని కోసం అందరూ ఏకం కావాలి. తెలంగాణ తరహాల్లో ఐక్యంగా ముందుకు సాగాలి. అమరావతి నిలబడాలంటే నాయకత్వం పారదర్శకంగా, నిబద్ధతతో, ప్రజా ఆశల ప్రకారం ఆచరణలో కనిపించాలి.

# ఘాట్ రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్

**కర్నూలు,(భారత శక్తి)** ఏపీలోని పెద్ద దోర్నాల వైపు నుంచి శ్రీశైలం వైపు ఎలివేటెడ్ కారిడార్?పై ఔఊంఎ ఫోకస్ పెట్టింది. శ్రీశైలం ఘాట్‌లో పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు కూడా తీసుకుంటున్నారు. దీని కోసం డబ్ల్యూఐఐతో అధ్యయనం చేయించాలని నిర్ణయించారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి వస్తే శ్రీశైలం వెళ్లే వాహనాలు రాత్రి సమయంలోనూ ఘాట్‌లో రాకపోకలు కొనసాగించేందుకు అవకాశం వస్తుందని చెబుతున్నారు.శ్రీశైలం మల్లన్న దర్శనానికి ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు వెళుతుంటారు. వాహనాలు నల్లమలలోని ఘాట్ రోడ్డు మీదుగా శ్రీశైలం వెళ్లాలి.. ఈ రూట్‌లో వాహనాల రాకపోకలకు సంబంధించి కొన్ని ఆంక్షలు అమల్లో ఉన్నాయి. ఈ ఘాట్ రోడ్డులో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంట వరకు మాత్రమే వాహనాలను అనుమతిస్తారు. నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులు, అడవి జంతువుల కోసం ఘాట్ రోడ్డులో రాత్రివేళల్లో వాహనాలను అనుమతించడం లేదు. ఇటీవల కాలంలో శ్రీశైలం వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోంది.. రాత్రి సమయంలో ప్రయాణించడానికి అవకాశం లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు.శ్రీశైలం వెళ్లే భక్తుల ఇబ్బందుల్ని గమనించి.. నల్లమలలోని అడవి జంతువులకు, భక్తులకు ఇబ్బంది లేకుండా ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల నుంచి శ్రీశైలం వరకు నేషనల్ హైవే 765లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నల్లమ అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఏపీలోని మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల నుంచి శ్రీశైలం 41.39 కిలోమీటర్ల రోడ్డు ఉంది. తెలంగాణ విషయానికి వస్తే.. బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ వరకు 45.35 కిలోమీటర్ల రోడ్డు ఉంది. మొత్తం కలిపి 86.74 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్లాన్ చేశారు.ఈ ప్రాజెక్టుకు అటవీశాఖ భూమి ఎక్కువగా అవసరం లేదు.. కేవలం పిల్లర్లు నిర్మిస్తే చాలు, దానికి కొంత స్థలం సరిపోతుంది. ఈ ఎలివేటెడ్ కారిడార్ అటవీ ప్రాంతంలో ప్లాన్ చేయడంతో జాతీయ వన్యప్రాణుల బోర్డు) అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుపై అధ్యయనం చేయడానికి డబ్ల్యూఐఐ (వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా) సహకారం కోరారు. పెద్దదోర్నాల మార్గంలో తుమ్మలబైలు, చిన్నారుట్లకు సమీపంలోని అటవీ ప్రాంతంలో పెద్దపులులు ఎక్కువగా సంచరిస్తుంటాయి. అందుకే డబ్ల్యూఐఐ టీమ్ అక్కడ వన్యప్రాణుల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయనుంది. డబ్ల్యూఐఐ ఈ అంశాలపై అధ్యయనం చేసి ఆ నివేదికను జాతీయ వన్యప్రాణుల బోర్డుకు సమర్పిస్తారు. ఆ తర్వాత అనుమతులు వేగంగా వస్తాయని భావిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి చేస్తే.. వాహనాలు ఏ సమయంలోనైనా శ్రీశైలం వెళ్లే అవకాశం ఉంటుంది.

### సొంత పార్టీలో
# తమ్ముడి సౌండ్

**విజయనగరం,(భారత శక్తి)** తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ అన్నది ప్రధానంగా అంతా మాట్లాడుకుంటారు. వర్గ పోరు కానీ సొంత పార్టీలో సౌండ్ చేయడం లాంటి చర్యలను కానీ పెద్దగా ఉపేక్షించేది ఉండదు. అయితే అన్నీ తెలిసిన సీనియర్ తమ్ముడు ఒకరు ఇటీవల కాలంలో చేస్తున్న హడావుడి పార్టీలో పెద్ద ఎత్తున చర్చగా సాగుతోంది. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన కర్రోతు బంగారు రాజు బలమైన సామాజిక వర్గానికి చెందిన నేత. పలుకుబడి దండీగా ఉంది. మండల పరిషత్ అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఆయనకు ఎమ్మెల్యే సీటు దక్కాల్సి ఉంది. 2024 లో కూటమి పార్టీలతో పొత్తు వల్ల అనేక సమీకరణల నేపథ్యంలో చాన్స్ జనసేనకు వెళ్ళింది. ఆనాడు ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తామని అధినాయకత్వం ప్రామిస్ చేసింది అని అంటారు. కానీ చివరికి దక్కింది నామినేటెడ్ పదవి అన్న బాధ అయితే ఉందిట. ఇక బంగార్రాజు గురించి ఎందుకు ఇపుడు అంతగా చర్చ అంటే తాజాగా భోగాపురం విమానాశ్రయం పనులు పూర్తి అయిన సందర్భంగా ఒక్కసారి అక్కడికి వెళ్ళి ఫైనల్ గా సమీక్షను చేశారు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. ఈ సందర్భంగా ఆయన నిర్వహించిన సమావేశంలో ప్రోటోకాల్ ప్రకారం బంగార్రాజుకు పాల్గొనే అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా ఆయన స్థానికులకు ఉద్యోగాల సంగతేంటి అని కేంద్ర మంత్రినే నిలదీశారు. మీరు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతారు కానీ మేము జనాలకు జవాబు చెప్పుకోవాలి అంటూ బంగార్రాజు మాట్లాడిన తీరు అక్కడ ఉన్న వారిని సైతం ఆశ్చర్యానికి గురి చేసింది అంటున్నారు. సొంత పార్టీకి చెందిన కేంద్ర మంత్రిని అదే పార్టీకి చెందిన స్థానిక నేత ఈ విధంగా నిలదీయడం అంటే ఆలోచించాల్సిందే అంటున్నారు. ఇక విజానగరం జిల్లాలో జరిగే డీఆర్సీ సమావేశంలో కూడా ఈ విధంగానే బంగార్రాజు గొంతు పెంచి ప్రజా సమస్యల పేరుతో అధికారులను గట్టిగానే నిలదీయడం చేస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు నెల్లిమర్ల పంచాయతీ సమావేశంలో కూడా తన అధికార హవాను ఆయన గట్టిగానే చూపించారు అని అంటున్నారు. దీంతో పాటు ఆయన నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవితో సమాంతరంగా అధికార దర్పం చాటుకుంటున్నారు అని ప్రచారం సాగుతోంది. ఎమ్మెల్యే వర్సెస్ టీడీపీ అన్నట్లుగా ఉంటుంది. దాంతో ఇక్కడ కూటమిలో వర్గ పోరు సాగుతోంది అని అంటున్నారు. బంగార్రాజుకు జనంలో పలుకుబడి ఉంది. ఆయన స్థానికంగా గట్టి నాయకుడే. స్థానికుల డిమాండ్లను అధికారుల మంత్రుల ముందు పెట్టి చేయించుకుంటారు అని అంటున్నారు. కానీ సొంత పార్టీ నేతలను కేంద్ర రాష్ట్ర మంత్రులను ఇరకాటంలో పెట్టే విధంగా ఆయన వ్యవహరిస్తున్న తీరు మాత్రం చర్చనీయాంశం అవుతోంది. తాను ఎమ్మెల్యే స్థాయి నేతను అని చాటుకునేందుకు తన ఇమేజ్ ని పెంచుకునేందుకు ఇలా చేస్తున్నారు అని సొంత పార్టీలో గుసగుసలు పోతున్నారు. తనకు ఇలాగైతేనే మంచి గుర్తింపు లభిస్తుందని తన హవా ఎంటో పెద్దలకు తెలుస్తుందని ఆయన భావిస్తున్నారు అని అంటున్నారు. అయితే ఈ విధంగా అతి చేస్తే రేపటి రోజున ఇబ్బందులు కూడా వస్తాయని అంటున్నారు. పార్టీ అన్నింటి కన్నా క్రమశిక్షణకే పెద్ద పీట వేస్తుందని కూడా గుర్తు చేస్తున్నారు పార్టీ నేతలు. మరి బంగార్రాజు 2029 ఎమ్మెల్యే కావాలనుకుంటే ఈ హడావుడి అవసరమా అన్న ప్రశ్నలు అయితే పసుపు పార్టీలో వస్తున్నాయి

### తిరుపతి జిల్లా జిల్లాలో
# డ్రగ్స్ కలకలం

**తిరుపతి(భారత శక్తి)** ఆద్యాత్మిక నగరం తిరుపతిలో డ్రగ్స్ కలకలం రేపాయి. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను రేణిగుంట పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితుల్లో ఒకరు బి.టెక్ విద్యార్థి. తిరుపతి జిల్లాలో కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. రూ.3 లక్షలు విలువైన 62 గ్రాములు ..ఓఆఓం (మెత్) డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. రెండు 2 రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాలు, 4 సెల్ ఫోన్స్ , 2 డిజిటల్ వేయింగ్ మెషిన్లు స్వాధీనం చేసుకున్నారుజ చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో కాలేజీ విద్యార్థులకు విక్రయాలు జరుపుతున్నారు. తెల్ల గుణశేఖర్,శెట్టిపల్లి గ్రామం, ఎస్. అశ్విన్ కుమార్,కొర్లగుంట, తిరుపతి. పడమల రాహుల్ యాదవ్,, కొర్లగుంట, తిరుపతిలను అరెస్ట్ చేసినట్లు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు.

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రా రెడ్డి 35 వ వర్ధంతి



కుత్బుల్లాపూర్, జూలై 11(భారత శక్తి ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ డివిజన్ (గణేష్ నగర్ డివిజన్ ) పరిధిలోని వాజపేయి నగర్ లో 131 కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 35 వ వర్ధంతి సందర్భంగా బస్తీ వాసులు,బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి వారి తండ్రి చెరుకుపల్లి చంద్రారెడ్డి విగ్రహానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్, శేఖర్ యాదవ్, వసంత్ కుమార్, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, చిత్తారి, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్ ,కూన శ్రావణ్ గౌడ్, బాసుపల్లి సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస్ గౌడ్, ఆర్థిక్ యాదవ్, పృధ్వి, అర్జున్ ముదిరాజ్, నాగరాజు, పాపయ్య దొర, రాజ్ కుమార్, మహేష్, శ్రవణ్, వర్మ,మూర్తి, ఈశ్వర్, శివ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జూలై 11(భారత శక్తి ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు CMRF మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. సనది సోనీ - రూ . 60,000/-, పెంతోట వెంకటేశ్వర్లు గ - రూ 37,500/-, బొండాడ రాజు - రూ60,000/-, మరోజు పద్మ - రూ 41,000/-, జులా స్రవంతి - రూ 60,000/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ కుమార్, డీసీసీ సెక్రటరీ కమిటీ సభ్యులు ఎండి లాయక్, గణేష్, 285 డివిజన్ అధ్యక్షులు గడ్డం స్వాతిక రాజేందర్ రెడ్డి, 277 డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, 296 డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మాన్సూన్ బ్రేక్..

## వచ్చే 4 రోజులు దంచికొట్టనున్న ఎండలు..

### 40 డిగ్రీలు దాటే ఛాన్స్..!



రాజన్న సిరిసిల్ల, జూలై 11(భారత శక్తి ): తెలంగాణలో ఈసారి విచిత్ర వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. ఫిబ్రవరి మట్నదటి వారం నుంచి ఎండలు దంచకొట్టగా జులై నెల సగానికి వచ్చినా సరిపడా వర్షాలు లేవు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రుతుపనాలు మరింత బలహీనపడనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. జూలై 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం లేదని చెప్పారు. దానికి తోడు తీవ్రమైన రుతుపవనాల విరామం పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జూలై మాసంలో సాధారణంగా భారీ వర్షాలు కురవాల్సి ఉండగా ఈసారి వాతావరణం అందుకు భిన్నంగా మారి ఒక మినీ సమ్మర్‌ను తలపించేలా ఎండ తీవ్రత పెరగనుంది. ముఖ్యంగా జూలై 12 నుండి 15 మధ్య కాలంలో తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగనున్నాయి. తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి, ఉష్ణోగ్రతలు ఏకంగా 37 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్సుంది. అలాగే రాజధాని హైదరాబాద్ నగరంలో కూడా పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్ నుంచి 37 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగవచ్చు. తీవ్రమైన ఉక్కపోత, ఎండల కారణంగా స్థానికంగా అక్కడక్కడ వేడి ప్రభావంతో కురిసే తేలికపాటి వర్షాలు మినహా ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవచ్చునని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం దేశ వాతావరణాన్ని 'ఎల్-నినో' తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నప్పటికీ, తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాలు తీవ్ర వర్షపాత లోటును ఎదుర్కొంటున్నాయన్నారు. కొంకణ్, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లో మంచి వర్షాలు కురిసినప్పటికీ, విదర్భ, మరత్వాడ వంటి ప్రాంతాలు ఇంకా తీవ్ర వర్షపాత లోటులోనే ఉన్నాయని చెప్పారు. జూలై ద్వితీయార్ధంలో ఇక్కడ పరిస్థితులు మరింత క్షీణించవచ్చునని చెప్పారు. రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కేవలం రుతుపవనాల ప్రారంభంలో మాత్రమే వర్షాలు పడ్డాయని ఆ తర్వాత అక్కడ కూడా పెద్దగా వర్షాలు లేవని చెప్పారు. మాన్సూన్ ట్రఫ్ ఉత్తర దిశగా విస్తరించడం, అలాగే ఎల్‌నినో అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల కేవలం ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే మంచి వర్షాలు కురుస్తున్నాయన్నారు. ప్రస్తుతం భారతదేశం మొత్తం మీద సగటు వర్షపాతం సాధారణం కంటే మైనస్ 14 శాతం లోటుతో నడుస్తోందని చెప్పారు. రుతుపవనాలు బలహీనంగా ఉండటం వల్ల జూలై చివరి నాటికి ఈ లోటు 20 నుండి 25 శాతానికి పెరిగే ప్రమాదం ఉందన్నారు. జూలై రెండో భాగంలో కొన్ని అల్పపీడనాలు ఏర్పడినప్పటికీ తెలంగాణకు మాత్రం జూలై చివరి 10 రోజులు మాత్రమే వర్షాలు కురిసే ఛాన్సుందన్నారు. ఒకవేళ ఆ సమయంలో కూడా వర్షాలు కురవకపోతే ఇక ఆగస్టు నెలపైనే ఆశలు పెట్టుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు.

# ఆహార భద్రతకు భరోసా.. నాణ్యతపై రాజీ అసలే వద్దు..!


- రాష్ట్ర ఆహార సంఘం సభ్యురాలు గంజిమాల దేవి
- 2వ రోజు సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, అట్లూరు మండలాల్లో విస్తృత తనిఖీలు



కడప, జూలై 11(భారత శక్తి ): అర్హులైన ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఆహార హక్కుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, రాజీకి తావులేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార సంఘం సభ్యురాలు గంజిమాల దేవి స్పష్టం చేశారు. రెండో రోజు నిర్వహించిన విస్తృత క్షేత్ర పర్యటనలో ఆమె సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, అట్లూరు మండలాల్లోని పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ముందుగా సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి ప్రజా పంపిణీ దుకాణం, బాకరపేట జడ్పీ ఉన్నత పాఠశాలలను సందర్శించి రేషన్ సరుకుల పంపిణీ, నిల్వలు, రికార్డుల నిర్వహణతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు.
అనంతరం ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఎంపీపీ ఉర్దూ పాఠశాల, ఎంఎల్ఎస్ నిల్వ కేంద్రంను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పోషకాహారం పంపిణీ, నిల్వ విధానాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. నందలూరు మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, జడ్పీ జూనియర్ కళాశాల, మహాత్మ జ్యోతిబా పూలే వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి, తాగునీటి సౌకర్యాలు, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. చివరగా అట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థినులకు అందుతున్న విద్యా, వసతి, పోషకాహార సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా గంజిమాల దేవి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా అమలయ్యేలా చూడాలని, రేషన్ సరుకులు నిర్ణీత ప్రమాణాలతో లబ్ధిదారులకు అందేలా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, రికార్డుల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నాణ్యత, పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ప్రజా పంపిణీ వ్యవస్థతో పాటు అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాల్లో అందిస్తున్న ఆహార సేవలు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# నవ్య ఆవిష్కరణల కేంద్రంగా కడప జిల్లా..!!

- 'తేజస్ వర్క్‌షాప్--2026'లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపు
- ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి
- స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై యువతకు మార్గనిర్దేశం



కడప, జూలై 11(భారత శక్తి ): ప్రభుత్వం అందిస్తున్న స్టార్టప్ విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు, సాంకేతిక సహకారాన్ని సద్వినియోగం చేసుకుని కడప జిల్లాను నవ్య ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి యువతకు పిలుపునిచ్చారు. కడప కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో నిర్వహించిన 'తేజస్ వర్క్‌షాప్-2026' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్‌లో రాయలసీమ సాంకేతిక ఆవిష్కరణ కేంద్రం (ఆర్టీఐహెచ్), తిరుపతి ముఖ్య కార్యనిర్వాహక అధికారి విజయ్ మాథుర్ పాల్గొన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థుల్లో నవ్య ఆవిష్కరణలు, స్టార్టప్‌లపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆర్టీఐహెచ్, ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ సంస్థ, డీపీఐఐటీ--స్టార్టప్ ఇండియా సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు గ్రామీణ ప్రాంతాల నుంచే పునాది పడుతుందని అన్నారు. మంచి ఆలోచన, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఉంటే యువత ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలరని చెప్పారు. కడప జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవనం, ఖనిజ సంపద, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, సమాచార సాంకేతిక రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని ఆధారంగా చేసుకుని వినూత్న సంస్థలను స్థాపించాలని సూచించారు. ప్రభుత్వం స్టార్టప్‌లకు నమోదు, మెంటరింగ్, ఇంక్యుబేషన్, నిధుల సమీకరణ, వ్యాపార విస్తరణ, మార్కెట్ అనుసంధానం వంటి అనేక రంగాల్లో సమగ్ర సహకారం అందిస్తోందని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ సృజనాత్మక ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలుచుకుని పదిమందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. రాయలసీమ సాంకేతిక ఆవిష్కరణ కేంద్రం (ఆర్టీఐహెచ్), తిరుపతి ముఖ్య కార్యనిర్వాహక అధికారి విజయ్ మాథుర్ మాట్లాడుతూ ఒక మంచి ఆలోచనను విజయవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఇంక్యుబేషన్, సాంకేతిక మార్గనిర్దేశం, మెంటరింగ్, నమూనా అభివృద్ధి వంటి సేవలను సంస్థ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. భారత పరిశ్రమలు-వాణిజ్య సమాఖ్య ప్రతినిధి రిషి దేవన్ వర్చువల్‌గా పాల్గొని, యువత ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని, స్టార్టప్‌ల ద్వారా దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సందేశమిచ్చారు.

వర్క్‌షాప్‌లో స్టార్టప్ ఇండియా పథకాల పరిచయం, నమోదు విధానం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వ్యాపార నమూనాల రూపకల్పన, మార్కెట్ విశ్లేషణ, సమస్యల గుర్తింపు--పరిష్కార ఆలోచన, నిధుల సమీకరణ, పెట్టుబడిదారులను ఆకర్షించే విధానాలు, స్టార్టప్ ప్రతిపాదనల సమర్పణ వంటి అంశాలపై నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకుడు చాంద్ బాషా మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక అవకాశాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పథకాలు, రుణ సదుపాయాలపై వివరించారు. రోబోమాంక్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు ఆర్. వికాస్ రెడ్డి తన విజయ ప్రయాణాన్ని వివరిస్తూ, చిన్న పట్టణాల నుంచే అంతర్జాతీయ స్థాయి సంస్థలను నిర్మించవచ్చని యువతలో ఆత్మవిశ్వాసం నింపారు. ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర స్టార్టప్-ఆవిష్కరణ విధానం (2024-2029) కింద లభించే రాయితీలు, గ్రాంట్లు, ప్రత్యేక ప్రోత్సాహకాలను వివరించారు. అనంతరం నిర్వహించిన స్టార్టప్ ఆలోచనల సవాల్ కార్యక్రమంలో యువత బృందాలుగా పాల్గొని వినూత్న వ్యాపార ఆలోచనలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, మెంటర్లు, పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లా పరిపాలన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ రేంజ్ ఏసీబీ నూతన డి.ఎస్.పిగా బాధ్యతలు స్వీకరించిన జి.మహేందర్ రెడ్డితో



భారత శక్తి న్యూస్, కరీంనగర్, జూలై 11: కరీంనగర్ లో పని చేసిన డి.ఎస్.పి విజయ్ కుమార్ డీజీపీ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేసించటం తో ఏసీబీ నూతన డి.ఎస్.పిగా జి.మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏసీబీ నూతన డి.ఎస్.పి జి.మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే వెంటనే సంప్రదించాలని డి.ఎస్.పి అన్నారు. లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388954 కు సమాచారం అందించాలని తెలిపారు. అవినీతిపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1064 ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. లంచం అడిగే వారిపై కఠిన చర్యలు ఉంటాయని నూతన ఏసీబీ డి.ఎస్.పి హెచ్చరించారు.

## పీఎండీఎస్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ..!!




కడప, జూలై 11(భారత శక్తి ): జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర సాధికార సంస్థ-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సంయుక్తంగా రూపొందించిన పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ (డ్రై సోయింగ్) అవగాహన పోస్టర్ లను ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జెడ్పి చైర్మన్ రామ్ గోవింద రెడ్డి లతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే విత్తనాలు చల్లే ఈ విధానం ద్వారా పంటల మొలక, ఎదుగుదల మెరుగుపడి రైతులు అధిక దిగుబడులు సాధించే అవకాశాలు ఉన్నాయని, ఈ విధానంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, డిఎవో సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్ జెడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446,
Cell: 9550336688,94405 08078 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy,Executive Editor: M.Venugopal Reddy